# వెంకటస్వామి మరియు అస్పృశ్యుల దేవుడు

## 1

వెంట్రుకలను డిమాండ్ చేసే దేవుడు.

" హరె రామ, హరె కృష్ణ... హరె, హరె. ఓ వెంకటేశ్వర, సౌందర్యముతో నిండిన వాడా, మా ప్రార్థనలను ఆలకించుము!"

దేవాలయానికి నడిచె ఇరుకుగా ఏటవాలుగా ఎక్కె అంతులేని వరుసగా కన్పించు చున్న యాత్రికుల వరుస, దాని వెంట మెల్లని గాలి, చల్లని రాత్రి గాలిని కదుపుచూ బాగుగా తెలిసిన పదమును బ్రహ్మాండమైన గుసగుసవలె ఊది వేసింది. వారు రాత్రంతయూ కొండలవైపు దూసుకొనిపోయె మెట్లను ఎక్కుచూ, భారంగా గాలి పీల్చుకొనుటకు ప్రయత్నించుచూ. విశ్రాంతి తీసికొనవలసినప్పుడు ఆగుచూ, ఉన్నతమైన వారి గురియొద్దకు మరింత నూతనమైన పట్టుదలతో సాగిపోవుచూ పని చేసిరి. కొందరు కిరోసిన్ లాంతర్లను పైకెత్తిరి. ఇతరులు దిక్మండలము మీద అనిశ్చయంగా వ్రేలాడే చంద్రుని పల్చటి కాంతినుండి మితమైన సహాయముతో తడవులాడిరి. ఈ కొండలపైన ప్రసిద్ధమైన దేవాలయములో నివాసమైన వెంకటేశ్వర ప్రభువు, ఇంత కఠినమైన రీతిలో వారు ఎక్కడం చూచి వారిమీద అనుగ్రహముతో చిఱునవ్వు నవ్వెను. ఆ నిరీక్షణ అలసినవారికి బలమిచ్చెను.

నాగారుర వెంకటస్వామి గుప్త అతని కుర్చీవంటి పల్లకీలో కష్టపడి కదలుచూ, అతడు పుట్టినప్పటినుండి కత్తెర ఎరుగని పొడవైన జుట్టును అతని విశాలమైన నుదుటి నుండి నిద్రావస్థలో వెనుకకు నెట్టెను. అతని తల్లి అతని ప్రక్కన, వెంకటేశ్వర ఆమెకు అనుగ్రహించిన కంటిపాపయైన కుమారుడును, ఆమెకు ప్రియమైన వెంకటస్వామి జన్మించక ముందు ఈ కొండమీదనే ఆమె చేసిన మ్రొక్కుబడిని జ్ఞాపకము చేసికొనుచూ లేచి మూర్ఖముగా వెళ్ళిపోవుచుండెను. ఆమెయు, ఆమె భర్తయూ పెండ్లియైన వెంటనే పెండ్లికొడుకు మరియు పెండ్లికుమార్తెగా

వెంకటేశ్వరుని నివాసస్థానమైన కొండకు చేసిన క్రిందటి యాత్ర ఎప్పటికీ మరపురానిది. వారి వెంట్రుకలు దేవాలయ ప్రాంగణములో చల్లని రాళ్ళపై ప్రతి సెంటీ మీటరు ఉంచబడినప్పుడు వారు భయభక్తులతో, వారి కుమారుని కొరకైన ప్రార్థనకు జవాబు అనుగ్రహించబడినట్లైతే ఆ కుమారుని వెంకటేశ్వరునికి సమర్పిస్తారని మ్రొక్కుబడి చేసిరి.

ఒక సంవత్సరమైన తర్వాత బొబ్బలు పెట్టే ఆరోగ్యకరమైన బాలుని పుట్టుక, వారి యాత్రకు ప్రతిఫలమని వారు నమ్మిరి. వారి ప్రతిజ్ఞకు ముద్రవలె ఆ బాలునికి వెంకటస్వామియని పేరు పెట్టిరి. (నాగరూరు మరియు గుప్త వైశ్య కులానికి చెందిన పేరు.) దీనికి కృతజ్ఞతగా వారి కుమారునికి పవిత్ర స్థలములో పూజ చేయ గల్గినంత వయస్సు వచ్చినప్పుడు, వారు కుమారునితో తిరిగి వస్తామని మ్రొక్కు కొనిరి. ఈ ప్రతిజ్ఞయొక్క నెరవేర్పు, ఆ సంతోషకరమైన రాత్రి వారు చాల అలసటతోకూడిన బస్సు మరియు రైలు ప్రయాణములు, పాదయాత్రలు చేసి కొండవైపు పొడవైన బారు తీరిన వేలమందితో కలిసికొనుటయే. సూర్యోదయముతో తూర్పు ఎఱ్ఱగా మారినది. వెంకటస్వామి పార్టీయైన ఆంటీలు, అంకుళ్ళు, తల్లిదండ్రులు, తాతవ్వలు, మరియు సహోదర సహోదరీలు శిఖరాన్ని చేరి, పవిత్రనదియొక్క గంభీరమైన దృశ్యములో మరియు వెనుకనున్న వెంకటేశ్వర దేవాలయముయొక్క సున్నితమైన మరియు క్లిష్టమైన చెక్కడము కల్గి ఆకాశానికెగిరే శిఖరముల దృశ్యములో విశ్రాంతి తీసికొనుటకు ఆగిరి. పల్లకీ కుర్చీ కదలడము, అది భూమిని తాకడం, దేవుని పేరును ధరించిన అబ్బాయిని మేలుకొలిపెను. అతడు కళ్ళు తుడుచుకొంటూ బైటికి ఎగిరి వచ్చాడు.

అతని ప్రక్కన ఉంచబడిన కుర్చీనుండి ప్రాకుచున్న వృద్ధస్త్రీని " మనము ఇక్కడ ఉన్నామా, జైజీ?" అని అడిగాడు.

జైజీ, పొట్టిగా మరియు లావుగా గుండ్రని ముఖము కల్గిన అతని తండ్రియొక్క తల్లి. ఆమె వయస్సుకు తగినట్టుగా ఒకరు అనుకొన్నంతగా వంగియుండదు. గట్టిగా ముడిలో చుట్టబడిన ఆమె పొడవైన వెంట్రుకలు నలుపు తెలుపులోనుండి క్రమముగా తెల్లగా మారుచుండెను, ముడుచుకొన్న కళ్ళను జాగ్రత్తగా దాచుకొని, మనవడి

వైపు ఎప్పుడు చిఱు నవ్వుతో చూచుచూ, ఆమె కన్నులు ఎప్పుడు గర్వముతో మిలమిలలాడుచుండెను. వారు తీక్షణంగా పరిశీలించి చూచినట్లైతే, ఆమెను గౌరవించే మరియు ఆమె అంటే భయాన్ని కల్గించే ఆమె యుక్తిని చూడగలరు. కొన్ని సంవత్సరాలక్రితం వైధవ్యమును పొంది, చనిపోయిన ఆమె భర్త కనుగొనిన వ్యాపార సామ్రాజ్యమును ఏలుచూ, తెర వెనుక ఆమె ఇంకనూ తెలివైనదిగా వ్యవహరించినది. వెంకటస్వామియొక్క తండ్రి, ఆరుగురు బ్రతికియున్న కొడుకులలో పెద్ద వాడిగా, సాహసాలన్నిటికి గొప్పగా గుర్తించబడినవాడు. కాని, మైజీ సలహాలనెప్పుడు అడిగి వాటిని ఆచరించెడివాడు.

చిన్న బాలుని చెవి మంచి మనసుతో మెలిబెట్టుచూ ఆమె, " దేవుళ్ళను వెంబడించేవాడు తప్పక తన కాలములో మొలకెత్తిన వరి పంటవలె అతని గమ్యాన్ని చేరుకొంటాడు." అని మెల్లనైన స్వరముతో ఖచ్చితంగా చెప్పింది. వేదాలలోని ప్రసిద్ధిచెందిన కొన్ని భాగాలు ఆమె చెప్పినప్పుడు తప్ప, ఆమె స్వంతగా నేర్చిందో లేక ఆమె గురువునుండి నేర్చుకున్నదో చాల తక్కువమంది తెలిసికొనేవారు గానీ అందరు ఆమె జ్ఞానమును గౌరవించిరి.

" నా జీవిత ఉదయభానుడు బాగా నిద్రపోయాడా? "అని అతని భుజాల క్రిందుగా పడిన విస్తారమైన పొడవైన వెంట్రుకలను ఆప్యాయంగా తన వేళ్ళతో నిమురుచూ అతని తల్లి ఆయన వెనుక నిలుచుచుండెను. ఈ అందమైన వెంట్రుకలు ఆమె వెంట్రుకలతో దేవాలయపు నేల మీద ఉంటాయి. ఆమె పళ్ళు బిగబట్టుచూ, దేవుడి కిచ్చిన వెంట్రుకలు ఏదో విధంగా హాంగ్ కాంగ్ మరియు కొరియాకు చేరి, అక్కడ ఎఱుపు రంగో మరొక ఇతర దేశంలో తెలియని అరుదుగా చూచే ఛాయగల రంగునో వేసి విగ్గులుగా చేయబడి అమెరికా మరియు యూరప్ లో అమ్మబడుతుందనే నిరంతరంగా గుసగుసలుగా వచ్చే పుకారులను ఆమె మనసునుండి నెట్టివేసింది.

తన వీపును ఆనించిన బండనుండి జరుగుచూ వెంకటస్వామి తండ్రి అలసటతో లేచి నిలువబడెను. "రా!" అని చేయి చూపుచూ ఆజ్ఞాపించే స్వరముతో అన్నాడు. " మనము చాలసేపు విశ్రమించాము. చూడు ఎంతమంది మనకంటె ముందుగా వెళ్తున్నారో!" అతడు ఈపవిత్ర యాత్రకు అయ్యే ఖర్చులన్నిటినీ ఉదారంగా

ఇచ్చినప్పుడు కృతజ్ఞతతో అంగీకరించిన చాలమంది బంధువులను అతని జ్ఞప్తికి తెస్తూ ఒక నదివైపు కదిలాడు.

చాల పనితొందరతో ఉన్న పరిచారకులతో వారి చెప్పులను బైట విడిచి పెట్టుచూ, ఈ ఉల్లాసభరితమైన యాత్రికులు ఎత్తుగా, అర్ధచంద్రాకారములోనున్న గేటు ద్వారా వరుసలో వెళ్ళిరి. చెప్పులులేని పాదములకు, దేవాలయపు ప్రాంగణముయొక్క చల్లనిరాళ్ళు మధురమైనరీతిలో సేదతీర్చినట్లుంది. తనచేతులను, తనముందు చమటతో మరియు అర్ధనగ్నంగా ఉన్న పూజారివేత నెట్టబడుచున్న మంటలపై ఉంచి మరల వేడిని పొందుటకు తన చేతులను చెంపలకానించుచూ, తన నుదుటిపైన మరియు మెడపైన బాగా తెలిసిన గుర్తును వేసికొనుటకు పవిత్ర బూడిదను తన వేళ్ళతో తీసికొనుచూ, మిగిలిన దానితో తన నాలుక చివరను అంటుచూ, తన తండ్రి తర్వాత మంత్రములను వల్లించుచూ, వెంకటస్వామి తన తండ్రి అడుగుజాడలను వెంబడించెను.

తన తల్లి చేతిని గట్టిగా పట్టుకొని, అతని వంతుకొరకు వేచియుండి, వెంకటస్వామి చాల చాకచక్యముతో వారి కత్తులను పదును పెట్టుటకు మాత్రమే ఆగి, కొన్నిసార్లు గీచుటద్వారానే తలను క్షౌరము చేసే దేవాలయపు క్షౌరగాళ్ళ పనిని గమనించు చుండెను. స్త్రీలు జుట్టులేకుండా దాదాపు నగ్నంగా కనిపించిరి. జారి పడుచున్న తన జుట్టులో వేళ్ళు నిమురుచుండగా తిరుగుబాటుతనము ఒక తరంగమువలె అతనిపైకెగిసెను. ఈ దేవుడు ఎందుకు అతని జుట్టునడుగుచున్నాడు? దానితో ఆయనకు ఏమి పని? అప్పుడు తన తల్లి పొడవైన, నల్లటి, మెత్తని , చెక్కుచెదరని కిరీటము బండమీద పడుటను చూచెను. స్పర్శ చేత తన స్వంత తలమీద ఆ కత్తి ఉన్నట్టు తెలిసికొనెను. అతని ఆగ్రహము హఠాత్తుగా ఒక అహంకారముతో కూడిన నిర్ణయముగా మారినది. దైవచిత్తమును ప్రశ్నించుటలో ప్రయోజనము లేదు. తన గురువు చెప్పినట్లే జైజీ అతనికి ఎన్నోమారులు అప్పటికే చెప్పినది. దేవుళ్లు, మానవ జ్ఞానముయొక్క గ్రహింపునధిగమించి తమ స్వంత కారణములను కల్గియున్నారు. చివరికి, ఒక రోజున, మానవుడు కూడా భయము, బాధ మరియు చిక్కులుపెట్టే విషయాలనుండి విడిపించబడి దేవునివలెనగును.

వెం(త్రుకలు లేకండా ఎంతో వింతగ, అతనికి తెలిసీ తెలియనట్లుగా కనబడిన వెంకటస్వామి తల్లి, అతని చేతిని మరల పట్టుకొని, అతని తండ్రిని వెంటబడించుచూ, ఆ దేవాలయ ప్రదేశములో ఈ చివరినుండి ఆ చివరివరకు నడిపించినది. అనుకొనని రీతిగా అతని వేళ్ళు జుట్టులేని అతని తలపైకి పోయినవి. అక్కడ రక్తమున్నది! హఠాత్తుగా మొదలైన దుఃఖాన్ని గొంతులోనికి దిగమింగుచూ, వెంటనే అతని చేతిని వెనుకకు తీసికొన్నాడు. తన తల్లి బోధించిన రీతిగా అతడు ధైర్యవంతుడుగా ఉండాలి. అప్పుడే తాజాగా క్షౌరము చేసికొని చూపును మళ్ళించుకొనిన స్త్రీలకు ఎంతో వ్యత్యాసకరమైనరీతిలో అతని తల్లి, ప్రార్థనకు జవాబునిచ్చే దేవునికి జుట్టును సమర్పించుకోవడం ఎంతో గౌరవనీయమైన విషయమనే దృఢ సంకల్పాన్ని చాటి చెప్పే చూపును కలిగినదై మరియు గర్వముతో తన తలను పైకి ఎత్తికొని అతని ప్రక్కన నడిచింది.

అతని తలలో గ్రుచ్చుకొన్నట్లుగా ఉంది. అప్పటికే సూర్యభగవానుడు పచ్చిగా ఉన్న గాయమును స్పర్శపరచుచుండెను. ఇదియొక మంచి భవిష్యవాణి.

యాత్రికులు తిరిగి వచ్చిన కొన్ని వారాల తర్వాత దుగ్గనపల్లిలోని శివాలయపు ప్రధాన పూజారి, " వెంకటస్వామిలోనుండి దయ్యములు వెళ్ళగొట్టబడినవి." అని అరచెను. వారు నమ్మిన మూఢనమ్మకాన్ని దాచుటకు ప్రయత్నించకుండానే, ఆ ప్రధాన పూజారి చెప్పే మాటలను వినే అతని క్రింది పనివాళ్ళు తమ తలలను ఖచ్చితంగా ఊపారు. ఒకని తలను క్షౌరము చేయించుకొనుట నిజంగా ఇటువంటి అద్భుతాన్ని తెచ్చిందా? ఆ గ్రామములో అనేకమంది యితర రౌడీలు (అల్లరి మూక) తిరుపతి యాత్ర చేయుటను చూడగోరిరి.

" అతడు నిజమైన జీవిత సారాన్ని రుచి చూచుటకు నేర్చుకొనుచున్నాడు," అని ఆ ఆనందభరితుడైన బ్రాహ్మణుడు ఇలా చెప్పుటకు కొనసాగించినాడు. " వెంకటేశ్వరుడు నిశ్చయముగా జీవితాలను మార్చే దేవుడు! బహుశా మనమతనికి ఒక దేవస్థానాన్ని స్థాపించాలి." కాని అప్పటికే క్రిక్కిరిసిన ఆస్థానాన్ని చూచినపుడు ఈ సూచన కొట్టివేయబడినది. ఆ ఆలయాన్ని సంరక్షించే వెంకటస్వామియొక్క తండ్రి విస్తరణకు ఆర్థిక సహాయాన్నిచ్చుచుండవచ్చును. కాని ఆ విషయము

తదనుకూల సమయములోనే ప్రస్తావనకు తేబడును. ఒకసారి వ్యక్తీకరించబడిన అభిప్రాయముతో కట్టుబడి ఉండే మనిషి కాబట్టి వ్యతిరేక ప్రత్యుత్తరము నిచ్చుటకు ఎవరునూ సాహసించలేదు.

వెంకటస్వామియొక్క తాతగారిచేత కట్టబడి, ఇంకనూ అతని తండ్రి పారితోషికము చేత నిర్వహించబడుచున్న రామ దేవాలయములోని పూజారులు, ఒకప్పుడు ఆలయాలకు భయానక దృశ్యముగానుండిన ఈ యౌవనస్థునిపై తిరుపతి యాత్ర తెచ్చిన గుర్తించదగ్గ మార్పును చూచి ఎంతో ఆశ్చర్యచకితులై ఎంతో ఊరటను కల్గి యుండిరి. అతడు ఇంకెప్పుడునూ అల్లరి పిల్లల మూకకు నాయకుడుగా, నవ్వుచూ మరియు అరచుచూ, దేవుళ్ళను అవమానపరచుచూ దేవాలయములలో తిరగడం లేదు.

ఇదంతయు గతములోనేయుండినది. వెంకటేశ్వరకు స్తుతి కల్గునుగాక! అద్భుత మైనరీతిలో ఒక నూతన బాలుడు తిరుపతినుండి వెనుకకు తిరిగి వచ్చెను. ఇప్పుడు రెండు దేవాలయాలలో వెంకటస్వామియొక్క దర్శనాలు, పూజారులనుండి ప్రేమా పూరితమైన చిఱు నవ్వులు, ప్రోత్సాహకరమైన మాటలు మరియు అప్పుడప్పుడు తల నిమురుటను తెచ్చిపెట్టినవి. స్థానిక పండితుడు, అతడు ఒక రోజున ప్రసిద్ధి చెందిన సాధువు అవుతాడని కూడ ప్రవచించినాడు. ఈ బాలుడు శివ మరియు రామ దేవాలయాలలో మనఃపూర్వకమైన మరియు ఖచ్చితమైన ఆరాధికుడుగా ఉండెను మరియు నిజంగా అన్ని దేవుళ్ళకు తన్ను అర్పించుకొన్నట్లుగా కన్పించెడివాడు.

అతని తలిదండ్రులు మరియు భైజీయొక్క సంతోషానికి, తరువాతి సంవత్స రాలలోకూడ వెంకటస్వామి క్రొత్త మత ఉత్సాహముయొక్క తగ్గుదలను చూపించ లేదు. చిన్న సహోదరునియెడల ఓర్పు, శాంతస్వభావము మరియు తలి దండ్రులయెడల ఎడతెగని విధేయతలతో, అతడు వారి సంతోషమును, ఆనంద మునైయున్నాడు. మరో జన్మకి అతని కర్మను అభివృద్ధి చేసికొనుటకు వెంకటస్వామి అతని యౌవ్వన దశలో తన వ్యక్తిగత ధర్మముపై విశిష్టమైన ధ్యానముంచి, కార్యసాధన మార్గమునకు తన్నుతాను అర్పించుకొన్నాడు. రుచికరమైన మేక మాంసపుకూర, శాఖాహారానికి సంబంధించిన వైశ్యమొక్కుబడినుండి అతనిని

భంగపరచనీయలేదు. అహింసా సిద్ధాంతానికి ఎంత కట్టుబడియుండేవాడంటే, ఒక జంతువు ముసలితనంతో చనిపోయినదని గ్యారంటీ ఇస్తేనే అతడు దాని చర్మముతో చేసిన వస్తువులు ధరించేవాడు. తల్లిదండ్రులకు అతడు జ్యేష్ఠపుత్రుడనే గర్వముకంటె అతనియెడల వారికిగల ప్రేమ ఎంతో ఎక్కువైనది.

ఇటువంటి సంతోషకరమైన కుటుంబములో పుట్టుట, ప్రపంచములోగల బాలురందరికంటె అదృష్టవంతుడనని వెంకటస్వామి కొన్ని సార్లు అనుకొనేవాడు. కాని జైజి ఇటువంటి అణకువకు అతన్ని గద్దించింది. "ఇది నీ కర్మ" ఆమె వక్కాణించి చెప్పేది. " నీ గత జీవితములోని మంచి పనులనుండి సంతరించుకొన్నది."

" పెద్ద కుమారునిగా ఒక రోజున నీవు వ్యాపారమును కొనసాగించుదువు" అని వెంకటస్వామియొక్క తండ్రి ఎండగా మరియు వర్షము పడుచున్న ఒక మధ్యాహ్న సమయమునందు, వ్యాపారము నిర్వహించబడే విశాలమైన వసారాలో వారు కలసి కూర్చొనియున్నప్పుడు, వాడుకదార్లు వచ్చిపోయే ఉపశమన(ఖాళీ) సమయములో అప్పుడప్పుడూ మాట్లాడుచూ, చాల ఖచ్చితముగా గుర్తు చేస్తూ ఉండేవాడు.
" నేను చదివిన దానికంటె నీవు ఎక్కువ చదువుకోవాలని కోరుకుంటున్నాను. విద్య మునుపున్నదానికంటె ఇప్పుడు ఎక్కువ ప్రాముఖ్యతను కలిగియున్నది మరియు జైజీ అది ఇంకా ఎక్కువ అవసరముగా అవుతుందని చెప్పుచున్నది."

వెంకటస్వామి ముఖము ప్రకాశించినది. " అప్పుడు మరి నేను ప్రొద్దుటూరులో నున్న ఉన్నత పాఠశాలకు వెళ్ళనా? జైజీ యొక్క సహోదరుడు మరియు అతని కుటుంబముతో ఉండనా?" అని ఆతురతతో అడిగాడు.

వెంకటస్వామి తండ్రి తన తల ఆడించినాడు." అవును. నేను జైజీతో మరియు ఆమె తోబుట్టువుతో(అంకుల్తో) మాట్లాడితిని. మేమందరము ఒప్పుకొంటిమి. నీవు నేగిరమైన మనస్సుగల తెలివైన బాలుడవు మరియు సత్యసంధుడవు." అతడు ముందుకు జరిగి అతని కుమారుని ముఖములోనికి ఏదో ఉద్దేశ్యపూర్వకముగా చూచెను." దాని తర్వాత వకీలగుటకు నీవు విశ్వవిద్యాలయమునకు వెళ్ళవలెనని మేము కోరుచున్నాము! ప్రతి సంవత్సరము న్యాయస్థానములో మనకుగల

వ్యాజ్యములకు మనకు ఎంత లాభకరముగానుండునో నీకు తెలియును!"

వెంకటస్వామి ఎగిరి గంతువేసి, బెంగాలీ సైనికుడు ధ్యానపూర్వకముగా నిలువబడినట్లు తండ్రియెదుట తన కాళ్ళమీద నిలువబడెను."అయ్యా! నేను నీ మాట నిలబెడతాను"అని తన ముఖము భావోద్రేకముతో వెల్లివిరుచుండగా చెప్పెను. " గుప్తులు ఎప్పుడు లేనంత అత్యంత మంచి వకీలుగా ఉంటాను, నీవు దీనిని నమ్మవచ్చును!"

ఉన్నత పాఠశాలలో రెండవ సంవత్సరములో ఉండగా ఆ ఉన్నతమైన వాగ్దానము యొక్క బాధాకరమైన జ్ఞాపకము అతనిని వెంటాడినది. అతడు హృదయ పూర్వకముగా దానిని చెప్పెను మరియు అది ఎప్పుడునూ నిజము కావలెనని అనుకొనుచుండెను. అతనిని సిగ్గుతో ముంచెత్తిన దానికి ఇది ఇంకా ఆందోళనను కలిగించినది. అతడు ఎంతో బలమైన తీర్మానము చేసినను అది తన కుటుంబమునకు అవమానమును తెచ్చినది. అతని శక్తికి మించిన దుష్ట శక్తులు ఏవో అతని మనస్సును మరియు అతని ఆత్మను ఒక దుర్భరమైన జీవితములోనికి లాక్కొని పోయినవని జైజీ చెప్పినది. ఇంత యౌవనదశలోనే! అతని మీదికి వచ్చే వెర్రి బలాత్కారములమీద ఒక నియంత్రణలేదు. వెంకటేశ్వర, కృష్ణ, రామ, శివ మరియు అతడు జ్ఞప్తికి తెచ్చుకోగల్గిన దేవుళ్ళందరికి చేసిన ప్రార్థనలు అతని తప్పిపోయిన జీవితములో కొంచెము మార్పును కూడా కలిగించలేదు. వాస్తవానికి అతడు ఎంత ఎక్కువగ ప్రార్థన చేస్తే అంత లోతుగా పాపములో మరియు నిరాశలో మునుగుచున్నట్లనిపించినది. ధర్మము దాని అర్థము పోగొట్టుకొన్నది, వేదములు వాటి సంబంధమును పోగొట్టుకొన్నట్లున్నవి, మరియు అతని కర్మ ఒక దౌర్భాగ్యమైనదిగా తెలిసికొన్నాడు...కాని అది రానైయున్న తరువాతి జీవితమును ప్రభావితము చేసినది, మరియు అతడు ఇప్పుడు దీనిని లెక్కచేయడంలేదు కాని ఈ క్షణకాలమునుండి అతడు పొందగలిగే ఆనందమును మాత్రమే లక్ష్యపెట్టుచున్నాడు.

మొదటి సంవత్సరము చాల మంచి గ్రేడులతో గడచిపోయినది. తరువాత అతని తండ్రి అతడు అడిగినప్పుడెల్లా ఉదారంగా ఇచ్చిన డబ్బులు పుస్తకములు, మరియు వస్త్రములు కొనుటకు మాత్రమే కాదుగాని, తెలియని రీతిలో బారులలో తెల్లవారు

జాముపరకు తినుట, త్రాగుట ఎంత ఆనందకరముగానుండునో నేర్చుకొనుటకు వీలు కల్పించెను. ఇది అటువంటి స్థలములకు తరచుగా వచ్చే చెడు స్నేహితులతో సాంగత్యము చేయుటకు దారి తీసినది. వారు మద్యమును సేవించి మరి ఎక్కువగా పొగ త్రాగి, జూదమాడి, తాగి పట్టణమంతయు తందానాలాడేవారు. వెంకటస్వామి ఇది తాను తెలిసి కొనక మునుపే వారితో కలసిపోవడమేకాక వారికి ముఠానాయకు డయ్యెను. అతని తలిదండ్రులకు ఇక్కడ ఏమి జరుగుచున్నదో తెలియదు. ఎందుకనగా అతని బాబాయి అతని స్నేహితులతో రాత్రి వరకు కష్టపడి చదువుకొను చున్నాడని అబద్ధములు చెప్పినప్పుడు ప్రశ్నించకుండా నమ్మెను.

" ఈ రాత్రి ఆఖరి సారి; రేపు నేను మంచి విద్యార్థివలె చదువుటకారంభిం చెదను!" అని మరల మరల ప్రతిజ్ఞ చేసినప్పుడు అతడు తనకుతానే అబద్ధములు చెప్పుకొనుచున్నాడని తెలిసికొనుటకు చాల ఆలస్యమైనది. రేపు ఎప్పుడునూ రాలేదు. చివరికి, పాఠములన్నియు ఎంత చదివిననూ పూర్తిచేయుటకు వీలుకాదని అంతయు చదువుకొనుట అసాధ్యము కాబట్టి అతడు ఆనందించవచ్చునని తనకుతాను నచ్చచెప్పుకొనెను. అతని ప్రతిజ్ఞ " మరుసటి సంవత్సరము నేను బాగుగా చదువుకొనెదను" అనేదానిగా మారినది. కాని మరుసటి సంవత్సరము కూడా రాలేదు.

వేసవి సెలవులలో అతని కోర్సులలో చాలా వాటిని తిరిగి చదువవలెనని అప్పుడప్పుడు అంటుండేవాడు. హఠాత్తుగా వచ్చిన కోపముతో అతని తండ్రి, పూర్తి వివరణకొరకు అతనినడిగెను. అతని కుమారుని కుంటి సాకులతో అసంతృప్తి చెంది మరియు అతడు అబద్ధములాడుచున్నాడని ఇప్పుడు అనుమానించి, సత్యమును తెలిసికొనుటకు ప్రొద్దుటూరికి వెళ్ళెను. అతడు కనుగొనినది, అతని కోపమును భయంకరమైన ఆగ్రహమునకు మార్చినది. ఆ బాలుని పాఠశాలలో ఉంచుటలో ఏ మాత్రమునూ ప్రయోజనము లేదు.

కాబట్టి, పదిహేడు సంవత్సరాలప్పుడు వెంకటస్వామి వకీలగుటకు చదువుకొనేబదులు కుటుంబ వ్యాపారము కొరకై కష్టతరమైన లెక్కలు పెట్టేవాడి స్థానములో తన్నుతాను కనుగొన్నాడు. ఒక జడ్జి ఒక నేరస్థుని శాసించే విధంగా,

" లెక్కలు సరిగా ఉండేటట్లు చూడూ... ఒక్క రూపాయి కూడ ముట్టుకోవద్దు!" అని అతని తండ్రి పళ్ళు బిగబట్టి చెప్పెను.

కాళ్ళను ముడిచిపెట్టి కూర్చొని, తన ఒడిలో లెక్కల పుస్తకమును పెట్టుకొని, వెంకటస్వామి తన తండ్రియొక్క కోపముతో ఉన్న కళ్ళను తప్పించుకొంటూ నేల వైపు చూచెను. అతడు తప్పిపోయిన విషయము వాస్తవమే - కాని అతడు దొంగిలిస్తాడని అతని తండ్రి నిజంగా అనుకొన్నాడా? ఎప్పటికి కాదు! అతడు దీని ద్వారా తన పాఠము నేర్చుకొన్నాడు. అతని పాత స్నేహితులనుండి ఇక్కడ పరిస్థితులన్నియు వేరుగా ఉన్నవి. "గాలినుండి కాపాడబడిన స్థలములోనున్న దీపము అణిగారి పోయేట్టు ఉండదు," అని జైజీ అతన్ని నిందించకుండా అనెను. భక్తిగల జీవితముయొక్క ధర్మాన్ని విశదపరచి, ఆమె అతని మునుపటి ప్రతిజ్ఞలను నూతనపరచుకొనుమని ప్రేరేపించినది.

అతడు తన తండ్రి కొరకు గెలవబోయే కోర్టు కేసులను గురించి అతడు ఎట్లా గొప్పలు చెప్పుకొన్నాడో, మరియు అతిశయపడ్డాడో దానిని గురించి పశ్చాత్తాప పడ్డాడు. అతని వెనుక ప్రజలు ఏమేమి గుసగుసలాడుచున్నారో ఊహించడం చాల సులభమైపోయినది; కాని గతాన్ని క్రమముగా మర్చిపోతారని నిరీక్షించుట తప్ప మరేమియూ చేయలేకపోయెను.

ఇతరులు మర్చిపోయెదరని అతడు నిరీక్షించినదే అతని వెంటాడుటకు కొనసాగిం చినది. వకీలు కావలెనను కలను చాలకాలము ఆశించి పోషించినందున దానిని విడిచిపెట్టుట బహు కష్టతరముగానుండెను. ఇప్పుడు బూడిదగా మారినను మర్చి పోలేని ఆ ప్రియమైన కోరిక, విరోధభావముగా మారి అతని గొంతులో ఊపిరి ఆడ నియ్యని ఒక గులకరాయి వలెనున్నది. కొన్ని నెలల ఇంద్రియ సుఖాసక్తమైన పిచ్చితనము కొరకు తన బంగారు భవిష్యత్తును వదులుకొని అతడు ఎంత దరిద్రమైన బేరము చేసినాడు! అతని స్వంత మూర్ఖత్వమతని మరింత ఆందోళన పరచినది. ఎందుకనగా అతడు ఆ జీవితమును ఎంతో ఆసక్తితో ఎన్నుకొని యున్నాడు.

" ఒక్కటే వాస్తవమైనది, ఒక్కటే నిజమైన సారాంశము, మరియు అదే బ్రహ్మన్; మిగతాదంతయు మాయ. నీవు దేవుడవు... నీకు అది ఇంకా తెలియదు. నీలోకి నీవు చూచుకొని నీవును మరియు బ్రహ్మయూ ఒకటే యని తెలిసికొనుము మరియు శరీరానుసారమైన కోరికలు(గుణములు) అనే భ్రమనుండి విడుదలచేయబడెదవు". ఆ మాటలు అర్థము చేసికొనక ముందే జైజీ ఈ పరమ సత్యమును అతనికి బోధించినది; ఆ మాటలు ఇప్పుడు అతని పదజాలములోనుండినవి గాని అతడు ఇంకనూ వాటిని అర్థము చేసికొనలేదు. అతడు ఎంత కష్టపడి ప్రయత్నించి ఓడిపోయినాడో నిజానికి దేవుళ్ళు తెలిసికోవాలి. నిజంగా బ్రహ్మవలెనే అదే సారాంశమునకు చెందిన వాడైతే, మరి నిజమైన దానిని తెలిసికొనుటకు ఎందుకు అంత కష్టమైనదిగానుండినది? భ్రమగా మాత్రమే ఉండినది ఎందుకు ఎంతో ఆకట్టుకొన్నట్లు ఎప్పుడూ నిజమైనదిగా కన్పించును, మరియు వాస్తవమైనది, సత్యమైనదొకటే ఎందుకు మాయవలె, అసత్యముగా కన్పించును?

వకీలు కావలెనను కల నిజము కాకపోయిననూ, అతడు దీనిని అతని కర్మయని అంగీకరించాలి. అయిననూ అతడు ఒక మంచి లెక్కలజవాబుదారిగా అవ్వ వచ్చును. అతని తండ్రి అతని గూర్చి ఇంకనూ గర్వపడవచ్చును; కాని అతడు కష్టపడి పనిచేయవలెను. అతడు పోగొట్టుకొనిన నమ్మకమును ఈ కాలములో తిరిగి సంపాదించుకొనవచ్చును.

ఎట్లైనా వ్యాపారము చాల ఆసక్తికరముగా ఉండినది. అతని తండ్రి లేక బాబాయి చాప మీద కాళ్ళు మడిచి కూర్చొని అదే విధంగా వారివైపు తిరిగి కూర్చొనియున్న వాడుకదారునితో మాట్లాడేటప్పుడు వెంకటస్వామి వినుచూ ఆనందించేవాడు.

వారు అప్పులిచ్చెడివారు మరియు చాల కారణాలకొరకు ముప్పైమైళ్ళ చుట్టు కొలత దూరమునుండి రైతులు డబ్బులు అరువు తీసికొనుటకు వచ్చెడివారు. విత్తనములు కొనుటకు, లేక వర్షములేనప్పుడు ఆ అకాలమును గడుపుటకు లేక అతిగా వర్షించినప్పుడు; లేక ఆశించినరీతిగా పంటలు చేతికి అందనప్పుడు అద్దెకట్టుటకు తాకట్టుపెట్టినవి తరచుగా స్వాధీనము చేసికొనుటవలన గుప్త సహోదరులు పెద్ద భూమిస్వంతదారులైనారు - దీనివలన భూములను దున్నుటకు,

విత్తుటకు, కలుపు తీయుటకు మరియు పంటకోయుటకు చాలమంది పనివారిని పెట్టుకొనుట అవసరమైనది. లాభముకొరకు వారు సంపాదించిన ఇండ్లను మరియు భూములను అమ్మడము - చురుకుగా అనుసరించాల్సిన ఇంకొక వ్యాపారమై పోయినది. మంచి పనులు చేయుటకు ఒకడు వ్యాపారములో ఉండలేదు - అది మతానికి సంబంధించినది, మరియు ఈ రెండు అసలు సరితూగేవికావు.

పంటలు కోయబడగానే, చాలమంది రైతులు ఎంత ధరవస్తే అంతకే పంట నంతయూ అమ్ముటకు తెగించేవారు. బియ్యము, జొన్నలు, పత్తి లేక ఏ పంటనైనా గుప్తులు సరియైన ధరకు కొనుటకు సిద్ధపడియుండేవారు మరియు ఆ వీధిలో ఇంటి క్రింద విస్తరించిన పెద్ద నిలువచేసే గదుల(గోదాముల)లో జాగ్రత్తగా వాటినంతయూ ముద్ర(సీలు) వేసి ఉంచేవారు. సిమెంటు మరియు రాతితోకూడిన మందమైన గోడలు, తేమ మరియు దొంగలనుండి కాపాడడమేకాక, కట్టడమును గట్టిగా కొరికి లోపలికి ప్రవేశించుటకు ప్రయచత్నించిన పెద్ద పెద్ద ఎలుకలను నిరాశపరచేవి. పెద్ద పరిమాణాలలో కొనుటకు చాలినంత పెట్టుబడిని కలిగి మరియు వేచియుండుటకు ఓపికను కలిగి, వెంకటస్వామి తండ్రి ఎప్పుడునూ ఆలస్యముగా ఎక్కువ ధరకు అమ్మగలిగేవాడు. ఇది వేరేవారివలన లాభము పొందుటకు కాదుగాని కేవలము సప్లయి మరియు డిమాండ్ సూత్రమునకు విధేయత చూపుట మాత్రమే.

సరిపోయినంత భద్రత లేనిదే అప్పులు ఇవ్వబడలేదుగాని రైతు తరచుగా గుత్త(అద్దె) దారుడేగాని భూమి స్వంతదారుడు కాలేకపోయేవాడు. రైతు తన మెడ చుట్టూ భద్రపరచి తన చొక్కా జేబులోనుంచిన సంచిని అందుకొనుటకు చేయిపెట్టి, ఆ బంగారు చెవిపోగులను, కంఠహారములను మరియు వజ్రము లేక కెంపునైనాగాని మెరుగు పెట్టి తనముందుగల చాపమీద పెట్టుటకు అయిష్టముగాను, విచారముతోను ఒక్కొక్కటి బయటకు తీసేవాడు. గుప్త ఉద్యోగపు పెద్ద ప్రతిదానిని జాగ్రత్తగా తన నైపుణ్యముతో పరీక్షించి, అప్పు విలువను గూర్చి, వాటి పనితనమును గూర్చి, దరిద్రమైన నాణ్యతను గూర్చి అనుమానముతో చిరచిరలాడుచూ వినిపించి వినిపింకుండా చెప్తుండేవాడు. తెలిసిన బంగారు నాణ్యతను పోల్చుచూ ఏమి గుర్తు వదిలిపెట్టాయోనని చూచుటకు బంగారు వస్తువులను పరీక్షించే రాయికి నిర్దాక్షిణ్యంగా రుద్దుతుండేవాడు. తరువాత అవమాకరమైనరీతిలో,

ఆగ్రహపూరితంగా బేరము వచ్చేదాక వ్యవహారము సాగుతుండేది. చాపమీద ఎదురుగా కూర్చున్న వ్యతిరేకులు వ్యతిరేకించిననూ, కుయుక్తి, గందరగోళము, ఎదురులేని మాటలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండేవి మరియు గుప్త సహోదరులు తేడా లేకుండ గెలిచేవారు. డబ్బు ఒక శక్తియని తెలిసికొనుటకు వెంకటస్వామికి ఎంతో సేపు పట్టలేదు. అతని తండ్రి అతనికి అవసరమైనవస్తువులను మరియు బట్టలను కొనుటలో ఎంతో ఉదారంగా ఉన్ననూ, అతడు ఖర్చు పెట్టుటకు డబ్బులిచ్చుటకు ఒప్పుకొనలేదు. వెంకటస్వామి ఫిర్యాదు చేసినప్పుడు, " నీ పతనానికి కారణము నీవు పాఠశాలలో ఉన్నప్పుడు నేను పంపిన ఆ డబ్బే" అని అతని తండ్రి వివరించాడు. " నేను ఆ తప్పును మరియొకసారి చెయ్యను. నీవు సరియయ్యేవరకు డబ్బు ఇవ్వను". అంతటితో ఆ విషయము ఆగిపోయినది. అతని తండ్రి ఏదైనా నిర్ణయము తీసికొన్నప్పుడు, ఏ కారణమును చూపియైననూ, లేక వాదించియైననూ అతని మనస్సును మార్చే ఆశే లేదు. కాలము మాత్రమే అతనిని మార్చగలదు: గాని వెంకటస్వామి వేచియుండలేక పోయినాడు. తన స్వంతది అని పిలిచే డబ్బు ఒక రూపాయి కూడ లేదనే అన్యాయమును గూర్చి ఎంత ఎక్కువగా చింతించినాడంటే, అతడు అనుదినము లెక్కపెట్టే డబ్బులో కొంత అతని కొరకు తీసికొనవలెననే కోరిక అంత ఎక్కువగా, అతని శక్తికి మించినదిగా ఉండినది. భయము మాత్రమే అతనిని వెనక్కు లాగుతుంది. అతడు పట్టుబడ్డాడంటే, అది భరించలేనంత గొప్ప అవమానముగానుండును. తదుపరి ఒక దినము, దాదాపు దేవుళ్ళనుండి యొక వరమువలె, ఎదురుచూడని ఒక అవకాశము అతనికి వచ్చినది.

"నీవు తప్పక సహాయము తేవాలి! త్వరగా!" అని దగ్గరలోనున్న ఒక గ్రామమునుండి ఆయాసపడుచూ, అలసటతో మరియు వేడికి ఎఱ్ఱబడిన ముఖము కల్గిన ఒక ఉద్రేకపూరితమైన రైతు వారి వ్యాపార స్థలములోనికి దూసుకొని వచ్చెను. గుప్త సామ్రాజ్యపు పెద్ద నిశ్చేష్టుడై కదలలేదు. అక్కడ ఆ రోజు ఉండిన ఒకేఒక మరొక వ్యక్తి వెంకటస్వామి కూడా నిశ్చేష్టుడై కూర్చుండెను.

"ఊరకనే అక్కడ కూర్చొనవద్దు, సహాయము తీసికొనిరా!" అని ఆ ఊపిరాడని రైతు అరిచాడు.

" దేని కొరకు...ఎక్కడ?" అని తన స్వరాన్ని బలపరచుకొని వెంకటస్వామి తండ్రి తిరిగి అరిచాడు.

" నీ సహోదరుడు, బావల! వారతనిని ఒక స్తంభానికి కట్టేసి నిర్దాక్షిణ్యంగా కొట్టుచున్నారు!"

పెద్దవైన గుప్త ఎగిరి గంతువేసాడు. " ఆయన ఎక్కడ ఉన్నాడు ?" వణకుచున్న స్వరముతో అడిగాడు. అతని చేతులు వణకుచుండెను.

" అది మోహన్ రెడ్డి ఇంక అతని కుమారులు. బావల వారినుండి అప్పుని తిరిగి తీసికొనుటకు ప్రయత్నించాడు. వారతనిని ఓడించారు!"

వెంకటస్వామి తండ్రి అప్పటికే ద్వారమునుండి బయటికి వెళ్ళుచుండెను. " నీవు రా!" అని అతని కుమారునివైపు తన వ్రేలిని చూపుచూ పిలిచెను. " మనము వెళ్ళేటప్పుడు ప్రొద్దుటూరులో బంట్రౌతును తీసుకవెళ్దాము! దేవతలు సరియైన సమయానికి మనలను చేర్పుదురుగాక!"

ఎంత త్వరగా వీలైతె అంత త్వరగా తీసికొని వెళ్ళేటట్లు ఎద్దులను నెట్టుచూ వారు ప్రొద్దుటూరు వెళ్ళవలసిన దూరములో సగము కంటె ఎక్కువ దూరము వెళ్ళిరి. అప్పుడు ఇంకొక ఎద్దులబండి వారిని సమీపించెను. వారు గుర్తుపట్టడానికి వీలు లేకుండ కొట్టబడిన బావల డ్రైవరు ప్రక్కన వంగి కూర్చొనియుండెను. అతడు దుష్ట పోరాటకుడుగా పేరు పొందిన గంభీరమైన మరియు ఉద్రేకము కలిగిన వ్యక్తి. అంత సులభముగా ఓడిపోయేవాడు కాదు.

" నీవు బాగనే ఉన్నావా?" అని వెంకటస్వామి ఆత్రుతగా అడిగెను.

" నేను అట్లా కనబడుచున్నానా!" అని కష్టంగా ఇంకొక బండినుండి క్రిందికి దిగుచూ అతడు ప్రతి నింద వేసెను. డ్రైవరుకు డబ్బు చెల్లించి వారి ప్రక్కన

తన్నుతాను నిలదొక్కుకొన్నాడు. ఎద్దులు పనికిమాలినవిగా తిరిగి ఇంటివైపు వెళ్ళు చున్నప్పుడు అతడు ఆ మర్చిపోలేని మధ్యాహ్నమును గూర్చి వాచిన పెదాల గుండా అతి కష్టముతో మాట్లాడుచూ జరిగిన సంఘటనలను గుర్తు చేసికొన్నాడు.

" వారు మనకివ్వవలసిన పదివేల రూపాయల గడువు తీరి రెండు నెలలైనది. ఈ రోజు వరకు... నేను వారిని కనుగొనలేదు. " అని అతని ముక్కునుండి చిన్న బొట్టుగా కారుచున్న రక్తమును తుడుచుకొనెను. " ఆ పిశాచులు! నేను వారికి మరియొక మూడురోజులిచ్చాను, లేకపోతే వారిని కోర్టుకీడ్చి వారి భూమిని తీసికొనెదము. అది వారందరు, ఐదుగురు నా మీద పడినప్పుడు. వారు ఊరకనే వెళ్ళలేదు. నేను మంచి తగదా పెట్టాను!"

" నీవు ఎట్లా బయట పడ్డావు?" అని అతని పెద్ద అన్న ఆపి అడిగాడు.

" నేను బయట పడలేదు. వారే నన్ను వెళ్ళనిచ్చారు. మొదట వారు నన్ను చంపుతామని బెదిరించారు. నేను వారు అది చేస్తారనే అనుకొన్నాను. వారిలో ఇద్దరు పెద్ద కత్తులను మరియు వారి చూపులలో హత్య చేసే ఉద్దేశ్యమును కల్గియుండిరి. నా శవమును ఎక్కడ దాచిపెట్టవలెనని వారు మాట్లాడిరి. అప్పుడు అక్కడ ఒక వృద్ధుడు ఒక ఆలోచన కలిగియుండెను. నేను 20,000 రూపాయిలకు ఒక పత్రము మీద సంతకము చేస్తే నన్ను విడిచిపెడ్తామని చెప్పిరి."

"నీవు చేయలేదు!"

" నేను చేసాను. నీవు కూడా నా స్థానంలో ఉంటే చేసియుండేవాడివి."

వెంకటస్వామి ఆ ఇద్దరి మనుష్యుల వెనుక కూర్చొని అతని జవాబుకు ఒప్పుకొనుచూ తల ఆడించినాడు.

" నేను తప్పించుకొనుటకు ఒక మిలియను రూపాయిల పత్రము మీద సంతకము చేసియుండేవాడిని. అది విలువ లేని కాగితము. వారు దానిని వసూలు

చేసికొనుటకు ప్రయత్నించనివ్వండి!"

" నేను దాని కొరకు వేచియుండను! చీకటి పడకముందే వారిని జైలులో వేయిస్తాను!"

బంట్రౌతులు వచ్చుచూ పోవుచుండడంవల్ల రెండు రోజుల వరకు ఉద్రేకము ఉండెను. వెంకటస్వామియొక్క తండ్రి రిపోర్టులు వ్రాసే పనిలోనుండెను. మరియు తమ పరితాపమును చూపుటకు దగ్గరనుండి మరియు దూరమునుండి వచ్చిన బంధువులతో ఇల్లు నిండియుండగా, బావల తన ఖ్యాతిని ఆనందించుచున్నట్లుగా కనిపించెను. పూర్వము ఎవరో నిస్సహాయ స్థితిలోనున్న దౌర్భాగ్యుని ఇట్లాగే కొట్టియుంటె, ఇప్పుడు కర్మ అతని వెంటాడుచున్నదనే గుసగుసలు బావల వినికిడిలోనికి వచ్చెను. వెంకటస్వామి మరోజన్మలో కర్మ అతనికి చేసేదానినంతటిని గూర్చి ఆలోచించి భయముతో వణికెను.

తన తండ్రి బంట్రౌతుకొరకు వెళ్ళిన తర్వాత, కలవరముతో నిండిన ఆ మొట్ట మొదటి మధ్యాహ్న సమయములో బీరువానుండి ఇరువై రూపాయిలు తీసికొనుట వెంకటస్వామికి చాల సులభమైనది. ఎక్కువ తీసికొననందుకతడు చింతించినాడు. ఎవరునూ పుస్తకములను ఆ రోజు, ఆ తర్వాత రోజు, ఆ తర్వాత రోజు తనిఖీ చేయ లేదు. తర్వాత అనుమానించబడిన నేరస్థులమీద, రానైయున్న కోర్టు కేసులమీద మరియు బావలమీద అందరి దృష్టి మళ్ళింది.

ఒక రోజున తన స్వంతమయ్యేదానిలో చాల కొంచెము మాత్రమే తీసికొన్నాడని వెంకటస్వామి తనకుతాను గుర్తుచేసికొనుచుండెడివాడు. కాని అది ఒక మంచి యోగ్యమైన కారణము కొరకే. ప్రొద్దుటూరులో అతడు చూడవలసిన ఒక సినిమా ఉండెను. ఎద్దులబండిమీద కొన్ని రాత్రులు వెళ్ళిన తర్వాత, అతని పాత స్నేహితులను తప్పించుకొని, సినిమా అయిన తర్వాత తిన్నగా ఇంటికి వచ్చెదనని అతడు వాగ్దానము చేసికొనెను. ఈ సినిమా ఒక మంచి సినిమా అని ప్రజలు అనుకొనుచుండిరి. కృష్ణయొక్క అవతారమని అందరు అనుకొనిన ఒక సన్యాసిని గురించినది. కాని అతడు ఒక దయ్యముయొక్క అవతారముగా మారినాడు.

ఇటువంటి కథ చూడకుండ ఉండలేనంత ముఖ్యమైనది.

## 2

## రక్షణాన్వేషణ

" పిరికి దొంగ! నీ స్వంత కుటుంబమును దోచుకొనుచున్నావు!"

" నన్ను క్షమించు... నేను ఆ విధంగా చేయాలనుకోలేదు!"

" నేను కూడా ఈ విధంగా చేయాలనుకోలేదు" అని అతని తండ్రి అతని ముఖముమీద గట్టి దెబ్బ కొట్టినాడు.

" అతడు పుస్తకములను ఇంత నీచంగా చేస్తాడని కూడ అనుకోలేదు. అతని కలము దానంతటట అదే చేసింది", అని అతని బాబాయి తెరుకలయు ఎగతాళిగా అన్నాడు. నీలిమందు తీయబడే మొక్కలు ప్రొద్దుటూరు చుట్టు ఉండే పొలాలలో విస్తారంగా పెరిగెను; మరియు ఘన పదార్థముగా చేయబడిన రంగు ముక్కలను బొంబాయి ప్రాంతములో ఉండే వర్తకులకు అమ్మేవాడు. ఒక ప్రయాణమునుండి తిరిగి వచ్చేటప్పుడు అతడు వ్యాపార పుస్తకములను తనిఖీ చేయడం జరిగి ఈ స్వామి ద్రోహమును కనుగొన్నాడు.

మొదటిసారి ఇరువై రూపాయిలు తీసికొనినప్పుడు ఎవరునూ కనుగొనకపోయే సరికి, వెంకటస్వామి తిరిగి తిరిగి అదే పని చేయుటకు ప్రోత్సాహించబడెను. త్వరలో అది ఒక జీవిత విధానమైపోయినది. అతని తండ్రి తుదకు అతని పట్టుకొని అతని బాబాయిల సహాయముతో ముఖము ఎఱ్ఱగా అయ్యేవరకు వసారాలో అతని కొట్టెను. కాని అతనిలోనున్న అవమానపు బాధ, అతని వాచిన బుగ్గల మీది బాధకంటె ఎంతో ఎక్కువగానుండెను. అతడు మరియెప్పుడునూ ఆ విధంగా చేయనని నిజముగా భావించి వాగ్దానము చేసెను. కాని తన స్వంత డబ్బు ఉండాలనే దురాపేక్ష అతని జీవితముపై అధికారాన్ని చెలాయించినందువలన, ఈ అత్యున్నతమైన సంకల్పం గెలువలేకపోయినది. అతని అంతరాత్మలో కొనసాగుచున్న పోరాటము వలన అలసిపోయి, " ఇదే చివరి సారి" అనే నియమాన్ని అంగీకరించే వాడు. కాని అట్లా ఎప్పుడు జరగలేదు.

అతనిలోనున్న సిగ్గు, తప్పు చేసాననే భావన, తొందర కంటె " నీవు ఇట్లా చేసావంటె తిన్నగా నరకానికి వెళ్తావు! వింటున్నావా? తిన్నగా నరకానికే!" అని అతని తండ్రి అతని పట్టుకొన్న ప్రతిసారి జరగబోయేదాని గురించి చెప్పే భయంకరమైన సూచన జరుగుతుందేమోనన్న భయమతనికెక్కువగానుండినది.

వెంకటస్వామి భుజాలు క్రిందకేసి నిలువబడి, తల ముందుకు దింపి, నేలకేసి చూస్తూ అంతరాత్మలో భయపడసాగాడు. అయిననూ. అంతయూ క్షమించబడి మర్చిపోవునట్లు అందరు తిరిగి సరసోల్లాహములతో ఉండడానికి ఎంతోసేపు పట్టదు, అతని తండ్రి అతని భుజము తట్టి అతని ప్రోత్సహిస్తాడు... కాని, వెంకటస్వామి నరకము గురించిన ఆలోచనను, భయమును అతని మనసులోనుండి తీసివేసికొన లేకపోయెను. ఒకానొకప్పుడు, మరో జన్మలో కర్మ అతని మెరుగు పర్చుతుందనే (బహుశా బ్రాహ్మణుడుగా పుట్టుట) నమ్మకముండేది. ఇప్పుడు ఈ పరిణామము ఒక ఎలుకగానో, లేక అందరి చేత ద్వేషించబడే ఒక మండ్ర కప్పగనో అతని కర్మచేత అధోగతికి నెట్టివేయబడి చివరికి అగ్ని గంధకములతో మండు గుండములోనికి నెట్టివేయబడుతాడేమోనని భయపడెను. ఆత్మ పునర్జన్మనెత్తుట అనేది ఉన్నత దశకు వెళ్ళవచ్చు లేక అధోగతికి వెళ్ళవచ్చునని జైజీ చెప్పలేదా?

వారి శవాలు పవిత్ర జలాలకు అంకితము చేస్తె తిన్నగా పరలోకానికి వెళ్తారనే నమ్మకముతో గంగానది ఒడ్డున చనిపోవుటకు పెద్దవారు వేచియుండే బెనారస్ కు ఈ కుటుంబము ఇటీవలనే ఒక యాత్ర చేసిరి. నదులలో తల్లియైన ఆ నదిలోనతడు స్నానము చేసెనుగాని పాప పరిహారము అయినట్లు అతనికి అనిపించలేదు. నరకమును గురించిన పాత భయమునతనినింకా వెంటాడుచుండెను. అయిననూ, అతడు దొంగతనము చేయుట మానలేదు, ఖచ్చితంగా అతడు మానలేకపోయెను. అతడు గంగలో మునుగుటకు అక్కడికి తిరిగి వెళ్ళవలెనా? నిర్వాణ గురించి అతనికి అది నిశ్చయతననుగ్రహిస్తుందా? అతనికి ఈ విషయము ఖచ్చితంగా తెలిస్తే బాగుండును... కాని రామ, కృష్ణ మరియు క్రీస్తుయొక్క సజీవావతారములుగ చెప్పుకొనుచున్న వందలాది గురువులనుండి చాల విభిన్నాభిప్రాయములున్నవి. అయిననూ, నరకమును తప్పించుకొనుటకు దాదాపు అందరు అంగీకరించిన మరొక

దారియుండెను. అతని బంధువులలో చాలమంది దహనముచేయబడిన వారి తలిదండ్రులు నిర్వాణ పొందునట్లు ప్రత్యేక పూజలకోసం పూజారులకు పెద్ద మొత్తాలలో డబ్బును చెల్లించిరి. కాని వారికి పైసలు లేకపోతే ఎట్లా...లేక అతని వారసులు ఆ క్రయమును కట్టుటకు ఇష్టపడలేదనుకోండి...

"నీవు రక్షణను ఏ విధంగా వెదకుచున్నావు?" అని అతడు ఒంటరిగా ఒక సాయంత్రము జైజీని మనస్పూర్తిగా అడిగెను. వ్యాపారములో తక్కువ శ్రద్ధను కలిగి, మరో జన్మకొరకు సిద్ధపడుటలో ఎక్కువ చింతను కలిగి ఆమె ప్రతి దినము బలహీనమగుచుండెను గాని ఆమె మనసు ఇంకనూ చురుకుగానేయుండెను.

"చాల మార్గములున్నవి" అని ఆమె ఆలోచనా పూర్వకముగా జవాబిచ్చెను. యోగా అన్నిటికంటె మంచిది, గాని ఇటువంటి ఖచ్చితమైన క్రమ శిక్షణను కొంతమంది మాత్రమే ఆచరించెదరు. ప్రతియొక్కడు వాని ధర్మమును వెదకవలెను. ఒకడు చెడుకంటె మంచిని ఎక్కువగా చేసినట్లైతే, కనీసము అభివృద్ధి క్రమము (గమనము)న ఒక జీవితమునుండి మరియొక జీవితమునకు ఉన్నత స్థాయికి పోవును.

"ఒకని చెడుకార్యములు మంచివాటిని అధికమించినట్లైన...?" అతడు అడ్డగించి అడిగాడు. ఆమె అతనివైపు కరుణగా చూచింది. "ఓం అనే అక్షరమును ఉచ్ఛరించి ధ్యానించుము. ఇది పరాత్పరుడైన బ్రహ్మాన్. ఓం అనేది విల్లు, అహం అనేది బాణము, బ్రహ్మాన్ అనేది గురి. ఓం ను వల్లించుటద్వారా మరియు ధ్యానించుట ద్వారా నీవు నీ వాస్తవ రూపమును కనుగొందువు"

"నేను దానిని మరియు అన్నిటికంటె మంచి సూత్రాలను లెక్క పెట్టలేనన్నిసార్లు మళ్ళీ మళ్ళీ ఉచ్ఛరించాను. అయిననూ నాకు శాంతి లేదు. నాకు నరకమంటె భయము!"

"'అహింస, సత్యము, దొంగతనము చేయకపోవుట, శుద్ధత, ఇంద్రియ నిగ్రహము - ఇవి అన్ని నాలుగు కులములయొక్క ధర్మము' అని మను చెప్పెను.

ఈ నియమమును పాటించు"

" నేను ప్రయత్నించాను గాని విజయము లేదు." హఠాత్తుగా అతనికి కోపము వచ్చినది. ఇతరులు కూడా తప్పిపోయిరి. " ఎవరునూ పూర్తిగా వేదాలను అనుసరించరు!" అని అతడు సణుగుకొనెను." కనీసము బ్రాహ్మణులుకూడా. దేవాలయాలలో ఆడ పిల్లలు అంత ఎక్కువ సేపు ఉండే విషయము గూర్చి రహస్యమేమి లేదు. మన స్వంత గ్రామములోనే నేను విన్నాను."

" దొంగతనము చేయుట ఖచ్చితంగా తప్పే!" అది ఆమెకు న్యాయంగా తోచినప్పటికి పూజారులను ఇక నిందించుటను కొట్టివేస్తూ చురుకుగా అడ్డగించింది, " ఒక దొంగ ఇతరులను నిందించుట చాల అయోగ్యకరమైన పని."

" నా తండ్రి ఇచ్చుటకు నిరాకరించే నాదికానిదేదియూ నేను తీసికొనను. జీతము మాత్రమే. ఆయన అవివేకి. "

" అది దొంగతనము," ఆమె ఖచ్చితంగా చెప్పింది, గాని ఆమె స్వరములోని తీక్షణత తగ్గింది. ఇటీవలే ఈ సంఘటనలు జరిగినా అతడు ఆమెకు ప్రియమైన వాడే.

" కొన్నిసార్లు దొంగతనముచేయుట సరియైనదే," అని అతడు తన్నుతాను సమర్ధించుకొంటూ వాదించినాడు. " దేవుళ్ళు కూడా దొంగతనము చేసినారు. స్త్రీలు స్నానము చేసేటప్పుడు కృష్ణుడు వారి చీరలను దొంగిలించాడని చెప్పబడింది."

" అదీ ఇదీ ఒకటే కాదు!" అని ఆమె ఆగ్రహముతో చెప్పింది. ఆమె స్వరము మరల శాంతపడింది. " నీవు మారెదవు. నాకు నీ మీద నమ్మకముంది."

అతడు మాట్లాడాలనుకొన్న విషయము ఇదికాదు మరియు ఇది అతనిని అసౌఖ్యకరంగా చేసింది. " నీవు నా ప్రశ్నకు జవాబు చెప్పలేదు," అతడు ఆమెకు గుర్తుచేసాడు. " రక్షణను ఏ విధంగా వెదకుతావు?"

" మరియొక ఐదు పునర్జన్మలలో నా కర్మ నన్ను నిర్వాణలోనికి తీసికొని వస్తుందని నాకు నమ్మకమున్నది. నా గురువు ఈ విధంగా చెప్తాడు... కాని ' రామ' పేరు వ్రాసేది తప్ప ఏదియునూ ఖచ్చితము కాదు. నేను ఆయన పేరుతో పుస్తకములు నింపితిని. బహుశా ఒక రోజున నీవు వాటిని నా కొరకు లెక్క పెట్టగలవు."

"తప్పకుండా. ఎన్నిసార్లు వ్రాయుటకు కోరుచున్నావు?"

" రాముని పేరు 100 మిలియన్ల సార్లు ఎవరు వ్రాస్తారో వారు తప్పకుండా నిర్వాణ పొందుతారని చెప్పబడింది."

" వ్రాయడానికి అది చాల ఎక్కువ," అని వెంకటస్వామి ఆలోచనా పూరితముగా చెప్పెను. " దీనికంటె ఒకని శరీరము పవిత్ర జలాలకు ఇచ్చేవిధంగా గంగా నది ప్రక్కన చనిపోవుట చాల సులభము."

" నేను ఒక రోజులోనే ఐదు వేల సార్లు వ్రాసాను, కాని నా వేళ్ళు వయస్సువల్ల బిగువుగా అయిపోతున్నవి. నేను ఎక్కువగా లెక్క పెట్టలేను. కాని ఇతరులు, నేను ఇప్పటికే ఐదు మిలియన్ల సార్లు వ్రాసానని చెప్తారు. నీవు వృద్ధురాలికి సహాయము చేయవలెనంటె, నిజంగా ఆ లెక్క ఎంతనో నాకు చెప్పాలి."

ఎప్పుడూ తన వేళ్ళతో చురుకుగా ఉండే వెంకటస్వామి తన మనసులో వేగంగా లెక్క పెట్టుచుండెను: ఒక రోజుకి 5,000 సార్లు, ఒక సంవత్సరానికి 1,800,000 సార్లు ఇంకా వ్రాయుటకు 50 సంవత్సరాలకంటె ఎక్కువగా మిగిలియున్నవి. ఒక వృద్ధురాలికి ఇది చెప్పడం దయతో కూడిన పని కాదు. " ఏదో ఒక రోజున నీ కొరకు నేను లెక్క పెడతాను," అని వెంకటస్వామి అనాలోచితంగా చెప్పెను. " ఏదో ఒక రోజున."

" జైజీ! జైజీ! ఎక్కడ ఉన్నావు?"

తెరచియున్న ద్వారమునకు వ్రేలాడుచున్న కర్టన్ ద్వారా దూసుకొని వెంకటస్వామియొక్క తల్లి జైజీ దగ్గరకు వచ్చి, చేతులు మెలి పెట్టుకొంటూ, " అందరికంటె నీ చిన్న తమ్ముడు... ఆయన బ్రతుకుతాడని వారనుకోవడం లేదు!" అని చెప్పి, ఇంక మాట్లాడలేక ఆమె బోరున ఏడ్చింది.

" అతనికి యాభై సంవత్సరములు మాత్రమే!" అని చెప్తూ జైజీ నిలువబడి కలవరముతో మరియు భయముతో ఏడ్చింది.

వెంకటస్వామి తండ్రి గది లోపలికి వచ్చి తలుపు దగ్గర నిలువబడి అతని తల్లి కొరకు సైగ చేసెను. " నేను ఎద్దులబండిని తెమ్మని చెప్పాను," అతడు మెల్లగా అన్నాడు. " రా, నేనూ నీతో వస్తాను."

వారు పగిలిన హృదయముతో చాల అలసిపోయి, ఒక క్రొత్త కథతో ప్రొద్దుటూరు నుండి ఆ ఇద్దరు వచ్చేసరికి ఆ రాత్రి చాల ఆలస్యమైనది. జైజీయొక్క అందరికంటె చిన్న తమ్ముడు యోగాలో అతడు సాధించిన వాటికి ప్రసిద్ధి చెందిన మరియు పేరు పొందిన మల్లుడు, మహమ్మదీయులు ఎంతో కాలంగా అధికారం చెలాయించుచున్న ఆటలో ఉత్తముడుగా అయినాడు. వెంకటస్వామి ఈ ప్రసిద్ధిచెందిన వాని గూర్చి చాల కొంచెము మాత్రమే చూసాడు. అతడు ఎప్పుడు తన గదిలో ఒంటరిగా యోగాభ్యాసము చేయుచూ ఉండేవాడు లేక స్థానిక మల్లుగాండ్రతో వ్యాయామ శాలకు వెళ్తుండేవాడు. కాని జైజీ తరచుగా అతనితో చెప్పినదంతయూ బాగ గుర్తుపెట్టుకొన్నాడు.

" ఆయన ఒక మహా యోగి!" అని ఆమె తరచుగా దాగిన పెద్ద అహంకారముతో చెప్పినది. " తామర స్థితిలో కూర్చొని, అతని మనసుయొక్క శక్తి చేత తన్నుతాను దాదాపు పై కప్పు వరకు ఎత్తుకొనగలడు!"

" అతడు ఆ విధంగా చేయడం చూచితివా?" అని చిన్నప్పుడు వెంకటస్వామి

మొదటిసారిగా వినినప్పుడు భయముతో కూడిన స్వరముతో అనెను.

ఆమె గంభీరంగా తల ఆడించినది. " నేను... మరియు మరికొంతమంది ఇతరులు. అది యొక పవిత్రాభ్యాసము, లోకము చూచుట కొరకు కాదు."

ఇప్పుడు అతడు చనిపోయెను. అతడు బహిరంగంగా అతని శక్తులను ప్రత్యక్షంగా చూపుటకు తీర్మానించుకొన్నాడని స్పష్టమగుచున్నది. ఒక గుంపు ప్రజలు చూచుచుండగా, అతడు ఎదురుగా యెగురవేతకు ప్రయత్నించినాడు. కాని ముఖము మీద క్రింద పడి మరి ఎప్పటికిని తెలివిలోకి రాలేదు. అతడు నిర్వాణను పొందియుండవచ్చునని కొందరనుకొన్నారు. ఇతరులు అది అకాలపు మరణమని అన్నారు, కావున అతని ఆత్మ కుటుంబమును మరియు స్నేహితులను తప్పక చుట్టుకొని సంచరించుచూ ఉండవచ్చును. ఇది ఎవ్వరికీ ఖచ్చితంగా తెలియదు.

దురదృష్ట వశాత్తు అప్పు ఇచ్చేవారు చాల పనిలో ఉన్నప్పుడు అంత్య క్రియల కార్యక్రమము వచ్చినది. వ్యాపారానికి ఎప్పుడునూ మొదటి స్థానముండేది, ఇది జైజీకి బాగ తెలుసు కాబట్టి ఆమె తన ఆరుగురు కుమారుల క్షమాపణ విన్నపము లతో ప్రొద్దుటూరులో ఆమె సహోదరుని భస్మములకు అంతిమ సంస్కారములు చేయుటకు వెళ్ళెను. వెంకటస్వామి వెళ్ళలేక పోయినందుకు రహస్యముగా ఆనందించెను. అతడు అంతిమ క్రియల పట్ల చాల అసహ్యమును పెంచుకొన్నాడు. పెద్ద ఊరేగింపు, డోలు కొట్టుట, దుఃఖించేవారు వేచియుండుట, బ్రాహ్మణ పూజారులు పవిత్రాగ్నిని ఊపుచూ మంత్రములను చదువుట. అంతిమ కర్మకాండలో కిరోసిన్ నూనెతో నానబెట్టబడిన దుంగలు పేర్చబడి దానిమీద జేష్ఠ పుత్రునిచే చితినంటించుటకు అమర్చబడిన ఒక శవము, దాని వెనుకే రొమ్ముకొట్టుకొనుచూ, ఎవ్వరునూ ఓదార్చలేని ఏడ్చుచున్న ఒక విధవరాలు - ఇదంతయు అతని రోజుల తరబడి కృంగిపోవునట్లు చేసేది. దీనిని ఎవరు తప్పించుకొనగలరు? ఒక రోజున అతని శరీరముకూడా ఈ దుంగల కుప్పమీద నిర్జీవంగా ఉంచబడి, పైకెగయుచున్న అగ్ని జ్వాలలు దానిని బూడిదగా మార్చుచున్నప్పుడు అతని ఆత్మ నిస్సంకో చముగా ఇంతకంటె వేడిమిగల అగ్ని జ్వాలలుగల నరకపులోతులలో చిత్ర వధచేయ బడునని ఇది అతనికి ఎప్పుడునూ జ్ఞాపకము చేసెడిది.

" నీవు నరకమనే భయముతో నిండుకొనియున్నావు" అని అతని బాబాయిలలో ఒకరు తెలియజేసెను. " అటువంటి స్థలము లేదు కాబట్టి చింత పడకు. ఈ జీవితము ఒక కల మాత్రమే. దీనినుండి మేల్కొని మనము పరిపూర్ణ జ్ఞానముతో ఒక్కటై పోయెదమని వేదాంతము బోధించుచున్నది. జీవితము, మరణము, నరకము, మంచి, చెడు - ఏవియునూ వాస్తవముగా లేవు. కాబట్టి ఈ కలను చాల ముఖ్యమైనదిగా తీసికొనవద్దు."

" మరి దొంగతనము చేసినందుకు ఎందుకు నన్ను గద్దించారు?"

" మనము ఆచరణ పూర్వకముగా కూడా ఉండాలి" అని అతడు విసుగుగా చెప్పి మాట్లాడడం మానివేసినాడు.

వెంకటస్వామి అంతయూ మాయ అనే దృక్పథాన్ని స్వీకరించుటకు అప్పటికే ప్రయత్నించినాడు గాని జయాన్ని పొందలేదు. ఈ దొంగతనము మాయ మాత్రమే అని తనకు తాను చెప్పుకొనుటకు ఇది అతనికి సహాయము చేయలేదు. తప్పు చేసాననే భావన మరియు నరక భయము ఇంకనూ ఉన్నవి. దేవాలయాలకు క్రమముగా వెళ్ళుట, ఆలయప్రాంగణాలలో ప్రదక్షిణము చేయుట, అతని తండ్రి నుండి దొంగిలించిన పైసలు పూజారులకిచ్చుట - వీటినుండి అతనికి శాంతి దొరకలేదు. దేవుళ్ళు చేతకానివారుగా, లేక అతనికి సహాయము చేయుటకు ఇష్టపడనివారుగా ఉండిరి. ఒక స్త్రీ చీరకు గాలి తగిలి అది ఆమె శరీరమునకు అంటుకొని అది ఆమె నడుము క్రింది భాగమును, తొడలను లేక రొమ్ములను చూపునట్లు చేసిన, అతని మనసులో నిండిన చెడు తలంపులనుబట్టి తన్నుతాను ద్వేషించుకొనేవాడు. పూజారిచేత అందజేయబడిన పవిత్ర జ్వాలయొక్క వేడిమి కొరకు చేతులు చాచుచూ, తన వేళ్ళను నుదుటిమీద గట్టిగా అదుముకొని, తనలో రగులుచున్న చెడునుండి విడుదల పొందుటకు మరియు నరకమునుండి రక్షించబడుటకు దేవుళ్ళకు ఉద్రేకముతో ప్రార్థించెడివాడు గాని విజయము దొరకలేదు. రెండవ దానిని గురించి అన్నిటికంటె ఎక్కువగా అతడు చింతించెడివాడు.

ఒక దినమున జైజీ గురువు ఆమెను దర్శించేటప్పుడు, వెంకటస్వామి అతనిని సలహానడుగుటకు తీర్మానించుకొనెను. అలవాటు ప్రకారము శెలవు తీసికొనే మాటలు వినిపించినప్పుడు వారు మాట్లాడుచున్న గదిలోనికతడు ప్రవేశించి, 60 సంవత్సరాల గురువు ముందు సాష్టాంగపడెను. ముడతలు పడిన ఆ గురువు యొక్క ప్రశాంత ముఖము, మురికిచేత చిక్కుపడిన తెల్లనివెంట్రుకలు, పూర్తి తెల్లని గడ్డము, అతని కాశాయి వస్త్రము క్రిందుగా వ్రేలాడుచున్న దాదాపు అన్ని నల్ల పూసలను కప్పివేసినది.

" నీ కోరిక నాకు తెలుసు," అని అతడు వెంకటస్వామిని పైకి లెమ్మని సైగ చేయుచు చెప్పెను. " నీ అవ్వ నీవు నరకానికి భయపడి, రక్షణను వెదకుచున్నావని చెప్పుచున్నది."

" అవును గురువుగారు, నేను కర్మ మార్గమును ప్రయత్నించితిని, కాని నా చెడు కార్యములు మంచి వాటికంటె త్వరగా పెరుగుచున్నవి. నాకు మీ సహాయము నిజంగా అవసరము!"

" ఇటువంటి భారమైన చింతలు కలిగియుండుటకు నీవు చాల చిన్నవాడవు," అని గురువు ఓదార్పుగా చెప్పెను. " యౌవ్వనములో చాల సంతోషము లేదా?"

" నరకములో పడుటకే నేను ఇప్పుడు సంతోషముగా ఉండవలెనని కోరుకొనుటలేదు!"

వేదాంతములో ఈ విధంగా చెప్పబడింది, " ఒకని వాస్తవ రూపమును తెల్సికొనినవానికి మంచి మరియు చెడు రెండునూ ఒకే విధంగా ఉండును; ఈ విధంగా తెలిసికొనిన వానిని ఖచ్చితంగా ఈ రెండునూ సంతోషపరచును. ఇది రహస్య బోధ"

" నాకు అర్థము కావడంలేదు."

" నీవు మంచి, చెడు మరియు కర్మలగురించి చాల ఎక్కువగా చింతపడుచూ జ్ఞాన మార్గమును అశ్రద్ధచేసితివి."

" అవును!" అని వెంకటస్వామి ఆత్రుతగా మొరపెట్టుకొన్నాడు. " ఇది బోధించుటకు నాకు గురువు లేనందువలననే!"

జైజీ వైపు తిరిగి వంగి నమస్కరించుచూ, ఆమె గురువు ద్వారము వైపు బయలుదేరెను. వెంకటస్వామి అతని మార్గములోనికి దుమికెను. " పూజనీయమైన గురువుగారు! నేను మీ అనుచరుడుగా ఉంటాను, మీకు వండి పెడ్తాను, మీ బట్టలు ఉతుకుతాను... దివ్యజ్ఞాన మార్గములో నన్ను నడిపిస్తే చాలు!"

అతని ముందు చేతులు జోడించి, చిఱు నవ్వుతో ఆ పుణ్య పురుషుడు మరల నమస్కరించెను. " నీకు శాస్త్రముల గురించి ఏమి తెలియును?"

" నాకు చాల మంత్రములు తెలియును. వేదములను చదువుతాను, బహుశా నేను చదువవలసినంత జాగ్రత్తగా చదువలేదేమో" అని వెంకటస్వామి తన తలను క్రిందికి దింపెను.

" భగవద్ గీత పుస్తకములకు పుస్తకము. దానిని ఆరు నెలల వరకు నమ్మకముగా చదువుము... అప్పుడు నేను నిన్ను పరీక్షించెదను. నీవు యోగ్యుడవైతే, నేను నీ గురువునవుతాను."

ఆ వాగ్దానము ఆశీర్వచనమువలెనుండి వెంకటస్వామికి క్రొత్త నిరీక్షణను అనుగ్రహించెను. ఆ కుటుంబముయొక్క ఒకేఒక్క కాపిరైయైన భగవద్ గీత సంస్కృతములోనున్నది. అతడు నేర్వగలిగినదంతయూ నేర్చుటకు తీర్మానించుకొని, ప్రతి ఉదయము వ్యాపారము మొదలైనప్పుడు దానిని బిగ్గరగా చదివెడివాడు, అతని తండ్రి మరియు బాబాయిలు దాని ఉచ్ఛారణను సరిచేసి, లోతైన అర్థములను వివరించెడివారు. ఆరు నెలలు త్వరగా గడిచిపోతవి, అప్పుడు

అతడు ఈ గొప్ప గురువుయొక్క అనుచరుడౌతాడు. అప్పుడతనికి రక్షణ నిశ్చయము. ఎన్నో సంవత్సరాలుగా గురువు చేత బోధించబడిన జైజీ తన స్వంత రక్షణను గూర్చి ఇంత అనిశ్చయంగా ఉండడం అతనిని ఒక విధంగా కలవరపరచింది. కాని అతని సంగతి వేరు: అతడు యౌవనస్థుడు, ఆమె చేయలేనిది అతడు చేయగలడు. కొన్ని నెలలలో మొదటిసారిగా అతనికి నిరీక్షణ ఉంది.

సాధారణమైన రీతిలో అతనికి భగవద్ గీత తెలిసినదేగాని ప్రతిదినము దానిని చదువుట అతనికి క్రొత్త గణణీయతను తెచ్చింది. ఖచ్చితంగా అది గ్రంథాలకే గ్రంథము. అతడు దానితో ప్రేమలో పడ్డాడు. దాని వృత్తాంతముయొక్క శైలి, దానిలోని సత్యమును గ్రహించుటను సులభతరము చేసినది. దేవుళ్ళలో కృష్ణుడు అతనికి ఎప్పటికి ప్రియమైనవాడుగా ఉంటాడు.

అప్పుడు ఒక ఉదయమున, అతడు చదువుటను అనేక వాడుకదారులు నిలువబడి వినుచుండగా, అతనికి ప్రియమైన భగవద్ గీత 4వ అధ్యాయములోని ఒక చక్కని వాక్యము అతడు ఇన్నాళ్ళుగా పోషించుచున్న ఆశా కిరణాన్ని చివరికి నాశనము చేసింది.

**కృష్ణ ప్రభువు మంచి వారిని రక్షించుటకు దుష్టులను శిక్షించుటకు వచ్చెను.**

ఆ మాటలను తిరిగి చదువుచూ, వెంకటస్వామి సంస్కృతము తెలిసిన, వినుచున్న ప్రతివారిని దాని అర్థమును చెప్పుమని అడిగెను. అతడు సులభంగా అర్థము చేసికొనిన దానితో అందరు అంగీకరించినప్పుడు, అతడు నిరాశతో గ్రంథాలకు గ్రంథాన్ని మూసివేసినాడు. అతని నాశనము ముద్రవేయబడింది. కృష్ణ ప్రభువు అత్యంత కరుణగలవాడు, దేవుళ్ళందరికంటె మానవునికి సమీపముగా ఉన్నవాడు, మానవులకు రక్షణ మార్గమును చూపుటకు వచ్చిన సంరక్షకుడైన విష్ణువుయొక్క అవతారము, కానీ అతడు మంచి వారిని మాత్రమే రక్షించి, దుష్టులను శిక్షించడానికి వచ్చెను. పాపులకు రక్షణ లేదా? అట్లైన అతనికి రక్షణ లేదు!

ఇంటిలోనికి నిదానంగా వెళ్ళుచూ, భగవద్ గీతను దేవుళ్ళ ప్రక్కన దాని స్థానంలో అటక మీద పెట్టెను. తర్వాత అతడు లెక్కల పుస్తకము దగ్గరికి వెళ్ళెను, కాని ఆ కాగితము మీద ఉన్న అంకెలు అర్థరహితముగాను, అస్పష్టముగాను ఉండెను. అతని అంతరాత్మ నిర్జీవమైపోయినది.

ఒక గంటకుపైగా డోలు కొట్టబడుచుండెను. అతని పనిని వదలి పైకి చూచి, వెంకటస్వామి ఆ చిన్న చతురస్రముయొక్క అవతలివైపునుండి ఇంటివైపుగా ఉన్న మూలమ్మ దేవాలయముయొక్క పరిపూర్ణ దృశ్యమును అతడు చూచెను. పెరుగుచున్న ఉద్రేకముతో అతడు రైతులు, వారి కుటుంబాలు పరుగెత్తడము, పిల్లల నవ్వులు, భార్యలు ఇంకా యౌవ్వన స్త్రీలు వివిధ వర్ణాల మిరిమిట్లుగొలిపే చీరలతో అతని కుడి వైపుగానున్న వాడరేవు ద్వారముగుండా నిశ్చలంగా వెళ్ళే ప్రవాహమువలె చేరుకొని ఆ సంవత్సరాది పండుగ దినమున అంత పెద్ద గుంపునకు వసతికల్పించుటకు చాల చిన్నదైన ఆ దేవాలయము ముందు గుమి కూడుచుండిరి. అతని యౌవ్వనకాల సంవత్సరములలో ఉరితీసే బంట్రౌతుయొక్క నరికే ఖడ్గము మరియు చిమ్మే రక్తము అతనిని భయపెట్టేవి - కాని, ఇది వెంకటస్వామియొక్క ప్రియమైన మత సంబంధ పండుగయైనది. ఖచ్చితంగా అది అన్నిటికంటె ఉద్రేక పూరితమైనది. బహుశా దాని భయంకరత్వము మరియు హింస, భక్తిగలవారు కనీసము ఒక చీమ లేక ఈగను సహితము చంపని ఆ సమాజంను వింతైన రీతిలో విశేషంగా అకట్టుకొంది. ప్రతియొక్కరు పురాతన రచనల వలననేకాక, నిరాకరణ ఉద్యమము ద్వారా బ్రిటిష్ వారికి భారత దేశముపైగల పట్టును విడగొట్టి, మహాత్మ గాంధీయొక్క ధైర్య సాహస ఉదాహరణవలన అహింసకు బద్ధులై యుండిరి.

ఈ ఆచారములో విధేయత ఏమియూ లేదు. చివరికి అక్కడ ఆ దినముయొక్క అర్పణ, ముగ్గురు మనుష్యులచేత ఆ గుంపుగుండా నెట్టబడి, లాగబడి ఆ దేవతా ప్రతిరూపము ముందు పెట్టబడినది - ఒక పెద్ద దున్నపోతు, దాని వెనుక భాగమున మట్టి రుద్ది శుభ్రంగా మరియు మెరిసే విధంగా చేయబడింది.

అహింసా సిద్ధాంతము హిందువులందరిచేత అన్ని సమయాలలో ఆచరించ బడాల్సిందే; కాని వెంకటస్వామి అప్పటికే నేర్చుకొన్నట్లు ప్రతి నియమానికి

మినహాయింపులుండెను. కలకత్తాలోగల దేవాలయములో అహింసను ఆచరించకుండా వందలాది ప్రజలచేత జంతువులు అర్పించబడే శివుని భార్య కాళికను, భక్తిగల హిందువులు ఎవరు సన్మానించలేదు? కాళికయొక్క సౌందర్యం రక్తదాహములో కాదా? తన మెడ చుట్టూ అప్పుడే తెగగొట్టబడిన మానవ శిరములు హారమువలె ఎప్పుడూ కలిగినదై, తన చేతులలో మానవుల వేడి రక్తముతో కూడిన గిన్నెను కలిగినదై మనుష్యుల మధ్య ఆమె కుమార్తెలను, కుమారులను చంపుచూ జీవించినది. ఆమెకు అన్నిటికంటె ఎక్కువగా కావలసినది రక్తముయొక్క అర్పణయనుటలో ఎవరు అనుమానించగలరు? రామ కృష్ణనే ఆమెను అత్యంతంగా ఆరాధించే భక్తులలో ఒకడు. అతని కంటె నిజమైన లేక గొప్ప హిందువుడు ఎవరు? కాళి వలె ప్రసిద్ధిచెందిన దేవత కాకపోయినా మూలమ్మ కూడా తాజా రక్తమును ఆశించే దేవతయే. తరచుగా మేకలను ఆమె దేవాలయము ముందు తిన్నగా నిలబెట్టబడిన వాడియైన కమ్మికి వాటి మెడలను క్రిందికి దిగగొట్టి చంపుచుండెడి వారు. అయిననూ, సంవత్సరమునకొకసారి ప్రతిసారి వరి నాటేటప్పుడు ఒక దున్న పోతును అర్పించెడివారు. మరియొక ఋతువులో చుట్టుప్రక్కలనున్న పొలాలపై భూసారముయొక్క దేవతయైన మూలమ్మ ఆశీసునందుకొనుటకు సూచించబడిన ఆచారమును ఆచరించెడివారు.

అతని ముందు ఇప్పుడు బయలుపరచబడుచుండిన క్లిష్టమైన ఆచారము మరియు ఉద్రేకములో మునిగినవాడై, భగవద్ గీతలో దుష్టులకు రక్షణ లేదని చదివినప్పటినుండి అతనికి పట్టిన నిరాశను క్షణ కాలము మరచిపోయెను. దీనిని చిన్నతనమునుండి ప్రతి సంవత్సరము చూచినప్పటికినీ, ఈ దినమున ఎప్పటివలెనే గిరగిరా తిరిగే వెర్రెక్కిన నర్తకులు అతనినాకర్షించిరి. డోళ్ళు మరియు కొమ్ముల క్రమము తప్పని సంగీతము అతని పాదమును నేల తట్టేటట్లు చేసినది. తాళము పెరిగినది. ప్రతి నేత్రము ఆ బలిమీద మరియు దేవత ముందు గల పూజారీతో కలసిన ఖడ్గాన్ని అవలీలగా త్రిప్పే యౌవన శరీర దార్ఢ్యముగల రైతు మీద లగ్నమైనది. ఎప్పటివలె ఈ సంవత్సరముకూడా ఉరితీసే బంట్రౌతుగా, చాలా లావుగా అసహ్యంగా ఉన్న దున్నపోతుమెడను ఒకే ఒక దెబ్బతో ఖండించుటకు అసాధారణ బలము కలిగిన వాడు ఎన్నుకొనబడెను.

బాగ మెరుగుపెట్టబడి మిరమిట్లు గొలిపే ఖడ్గము, సూర్యుని కాంతిలో వజ్రమువలె మెరుస్తూ, అర్థచంద్రాకారములో కాంతి వేగముతో హఠాత్తుగా తళుక్కున మెరిసింది. ఒక భారమైన కంపన ఆ దున్నపోతు శరీరముగుండా వెళ్ళింది. అప్పుడు కొట్టబడిన ఆ పృష్ఠము నిశ్శబ్దముగా భూమి మీదికి దొర్లి పోయి, బిగిసిన మోకాళ్ళు కలిగి వణకుచుండెను. ఒక అడుగు దూరములో ఖండించబడిన దాని తల వాలి పడినది. దాని మెడనుండి కారుచున్న పవిత్ర రక్తాన్ని పట్టుటకు పవిత్ర గిన్నెలు త్వరగా పెట్టబడినవి. చదువబడిన మంత్రాలు మరియు పూజారీయొక్క ఆశీస్సులకు ఆరాధికులు బదులు చెప్పే మాటలు శృతి పలికి, వండని బియ్యము వేడి రక్తములో కలుపబడుచుండగా డోళ్ళయొక్క తగ్గిన మరియు మెల్లగ చేయబడిన శబ్దములు ఈ కార్యక్రమము నిలిపివేయబడుటకు గుర్తులుగానుండెను. ఒకరి తర్వాత ఒకరు ఆత్రుతగా వారివారి భాగమును తీసికొనుటకు ముందుకు వచ్చి వారి పొలాల మీద ఈ ఎఱ్ఱని మరకగల అర్పణను చల్లుటకు రైతులు బయలుదేరిరి. ఆ రక్తములో శక్తి ఉంది. భూమినుండి ఆరోగ్యకరమైన మొక్కలను బయటికి తెచ్చి చక్కని పంట వచ్చు నిశ్చయతనిచ్చుటకు శక్తి - మరి ఎక్కువ శక్తితో వాన దేవుడు, లేక అనావృష్టి దేవుడు లేక నాశనమును కలుగజేసే తెగులుయొక్క దేవుడు వచ్చి అడ్డగించితే తప్ప... ఇది మూలమ్మ దేవతయొక్క ప్రత్యేక ఆశీస్సు.

చాల దినములైన తర్వాత అతడు ఎప్పుడూ చూడని ఒక తెల్లవాడు చాలమంది అంటరానివాళ్ళతో కలిసి వాడరేవు ద్వారముగుండా వైశ్య ప్రజలమీద దండెత్తి, ఇప్పుడు విడిచిపెట్టబడిన మూలమ్మ దేవాలయమువైపు వారి వీపులు పెట్టి, వెంకటస్వామి ఇంటివైపు తిరిగి, చతురస్రాకారపు స్థలములోగల చిన్న గుంపులో నిలువబడెను. భారతీయులలో ఒకరు హార్మోనియమ్ వేయుచుండగా, ఇద్దరు ఒక చిన్న డోలు మరియు గిలక తప్పెట వేయుచుండగా, ఆ గుంపు యేసు అని పిలువబడే ఒక క్రొత్త దేవుని గూర్చి గ్రహించలేని క్రొత్త పాటలు చాల పాడిరి. వర్ణ వన్నెలు లేని దీనంగా వారు పాడేతీరుకి, ఇటీవలె ఈ చతురస్రాకారపు స్థలములో విభిన్న వర్ణములు కలిగి చేయబడిన ఉద్రేకపూరితమైన ఆచారమునకు గణనీయమైన వ్యత్యాసమున్నది. ఆ పొడవైన తెల్లటి మనిషి ఒక మిషనరీ అని స్పష్టమగుచున్నది. వెంకటస్వామి అటువంటి మనుష్యుల గురించి విన్నాడు, కాని ఎప్పుడునూ అటువంటివారిని కలిసికొనలేదు.

అతడు ఎల్లప్పుడూ చూచిన దాదాపు ప్రతి గ్రామములో ఈ క్రొత్త దేవుని అనుచరుల గుంపు ఉన్నదని తప్ప వెంకటస్వామికి క్రీస్తును గూర్చి ఏమియూ తెలియదు. అతని స్వంత గ్రామములో కూడా ఒక చిన్న క్రైస్తవుల గుంపు ఉన్నది. వారు అంటరానివారు కనుక ఊరినుండి అర మైలు దూరముగా నెట్టివేయబడ్డారు. దేవుళ్ళచేత అలక్ష్యము చేయబడిన ఇటువంటి మనుష్యులను మనుధర్మశాస్త్రము ఏకాకులుగా చేస్తుంది. గొప్ప కులమునకు చెందిన హిందువులు క్రీస్తును నిరాకరించుటకు ఈ కారణము చాలు. కాని దీనికంటె చెడ్డది, క్రైస్తవులు హిందూ దేవుళ్ళను కల్పితాలని పిలుస్తారు. మా అందరికి పవిత్రమైన గోమాత మాంసమును తింటారు!

వెంకటస్వామి ఇటీవల చేసిన దొంగతనమును పుస్తకములలో కప్పిపుచ్చుకొనుటలో నిమగ్నమైయుండెను. పాటలు పెద్దగా పాడినప్పుడు, అతని ఏకాగ్రత చెడి అంకెలు కూడుటలో చాల కష్టపడుచుండెను. సణుగుచూ అతని కలము క్రింద పెట్టి, తిన్నగా కూర్చొని, అలసిన అతని వీపును నిమురుకొనుచుండెను. అహింసకు కట్టుబడిన ప్రతి హిందువుడు బాధపడునట్లుగా ఆ చతురస్రాకారపు స్థలములోనుండి ఈ మాటలు మారుమ్రోగుచుండెను:

**నీవు నీ పాపమనే భారమునుండి విడుదలను కోరుచున్నావా?**

**రక్తములో శక్తియున్నది...గొఱ్ఱె పిల్లయొక్క రక్తము!**

ఈ పాట బాధకరముగానుండుటయే కాక, ఏమి అర్థము కాలేదు. గొఱ్ఱెపిల్ల బఱ్ఱెకంటె ఎంతో చిన్నది. తెల్లవారికి మూలమ్మ దేవత గురించి తెలియదని స్పష్టమగుచున్నది. తన పనిమీద మనస్సు లగ్నము చేయుటకు ప్రయత్నించుచూ, అతడు మరియొక పాట విన్నప్పుడు కలవరపడినాడు:

**ఓ యేసు రక్తము, యేసు ప్రశస్త రక్తము!**

**ఓ యేసు రక్తము, ప్రతి పాపమును కడుగునది!**

ప్రతి పాపమును కడిగే రక్తమా? బియ్యము భూమినుండే వస్తుంది కాబట్టి రక్తములో ముంచబడిన బియ్యము భూమి మీద చల్లబడినప్పుడు దానికి సారము వస్తుందన్న విషయంలో గల తర్కాన్ని అతడు అర్థం చేసికొనగలడు గాని గొఱ్ఱెపిల్ల రక్తము పాపమును ఎట్లా కడుగగలదు? ఈ యేసు... దేవుడు గాక ఒక గొఱ్ఱెపిల్లమాత్రమేనా?

అయిననూ అది అతనికి సంబంధించినదికాదు - అంటరానివాళ్ళ దేవుడు అతనికి దేవుడు కాడు. కొన్ని మిలియన్ల దేవుళ్ళున్నప్పుడు ఒక హిందువుడు మరియొక దేవుని ఎందుకు కోరుకొంటాడు? పాడడం అయిపోయినది. వెంకటస్వామి తిరిగి తన కలమును తీసికొని మనసును తన పనిమీద లగ్నము చేయుటకు ప్రయత్నించినాడు. ఆ మిషనరీయొక్క ధ్వనించే స్వరము దానిని అసాధ్యము చేసినది. అతడు ఒక నల్లటి గ్రంథమును తన చేతితో ఊపుచూ, అది సృష్టికర్తయైన ఏకైక నిజ దేవుని రక్షణ మార్గమును చెప్పుచున్న ప్రకటనయని సర్వ ప్రపంచానికి చాటి చెప్పుచుండెను. దానిని తెరచి చదువనారంభించెను:

**పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వార్త నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునైయున్నది. (1 తిమోతి 1:15).**

పాపులను రక్షించుటకు! అతని పనిని మర్చిపోయి వెంకటస్వామి ప్రతిమాటమీద ధ్యానముంచియున్నాడు. పాపులకు నిజంగా రక్షణ యున్నదా? అతనికి? ఒక చిన్న గుంపు గుమి కూడినది, బహుశా ముప్పైనుండి నలభై శూద్రులు మరియు వైశ్యులు. ఏమియూ విననట్లుగా కన్పించుటకు ప్రయత్నించుచున్న ఒక బ్రాహ్మణుడు కూడా ఆ చతురస్రాకారపు స్థలము దగ్గర తిరుగుచూనుండెను. సర్వ జగత్తును సృష్టించిన దేవుడే ఈ యేసు; అయిననూ పాపులను రక్షించుటకు ఈ లోకమునకు మానవునిగా వచ్చెనని ఆ తెల్లబారిన చర్మము కల్గిన క్రొత్తవాడు వివరించుచుండెను; అక్కడ మరల - పాపులను రక్షించుటకు! రోగులకు స్వస్థపరచుచూ, చనిపోయిన వారిని లేపుచూ, ఆకలిగొన్నవారికి ఆహారమిస్తూ, వారి శత్రువులను సహితము ప్రేమించవలెనని బోధించుచూ ఆయన పరిపూర్ణ (నిర్దోష)మైన వ్యక్తిగా పాపరహితమైన జీవితమును జీవించినాడు - కాని ఆయన మాత్రము ద్వేషించబడినాడు. మనుష్యులు ఆయన కాళ్ళను, చేతులను సిలువకు మేకులతో కొట్టి, ఆయన ప్రక్కలో బళ్ళెముతో పొడిచిరి. ఆయన మనలను ప్రేమించినందువలన సిలువపై మన పాపములకొరకై అర్పణగా ఇష్టపూర్వకముగా చనిపోయెను. మూడవ దినమున ఆయన పునరుర్థానుడై లేచినాడు - తిరిగి అవతారమెత్తలేదు - పరలోకమునకు ఆరోహణుడైనాడు కాని ఆయన రాజ్యమును స్థాపించుటకు భూలోకమునకు తిరిగి వస్తున్నాడు.

" పాప శిక్షనుండి తప్పించుటకు యేసు రక్తములో శక్తి ఉంది." అని ఆ మిషనరీ వివరించినాడు. దేవుడు ఉపదేశించిన దానికి బదులు మన స్వంత దారిలో వెళ్ళుచూ, పాపమంటే మన సృష్టి కర్తకే వ్యతిరేకత చూపడము. ' పాపముయొక్క జీతము మరణము...' (రోమా. ౬:23) అని దేవుడు చెప్పెను. మరణమునకు భయపడుచూ, జీవితమును నిరాశతో అంటిపెట్టుకొనుచూ, న్యాయమైన శిక్షను తప్పించుకొనుటకు ప్రయత్నించుచూ మనము మరల ఎదురు తిరుగుచున్నాము. కాని యేసు మన అందరికొరకు చనిపోవుటకు ఇష్టపడెను. ' సిలువ చెంతకు నన్ను వెంబడించుము, నా మరణమును నీ స్వంత మరణముగా అంగీకరించుము, నాతో మరణించుము, అప్పుడు నా పునరుత్థానములో పాలుపంచుకొందువు. ఎందుకంటె నేను నీలో జీవిస్తాను' (మత్తయి ౬: 24, 25 చూడండి) అని ఆయన చెప్పెను. "నీకు నరకమంటే భయముండనవసరములేదు. పాపపరిహారము చెల్లించబడింది. ఈ శుభవార్తను నమ్ము అప్పుడు క్షమించబడిన వారికిగల శాంతిని నీవును కలిగియుందువు."

ఈ పరదేశస్థుడు వెళ్ళిన తర్వాత గంటల తరబడి ఆయన మాటలు వెంకటస్వామి చెవులలో మారుమ్రోగుచుండెను. అవి సత్యమనుటకు చాల మంచివిగాను, సరళమైనవిగాను ఉండెను. భగవద్ గీతననుసరించి రక్షణ దానికంటె ఎంతో కష్టతరముగానుండెను. కృష్ణుడు పాపులను రక్షించడు, కాని పాపులు తమ్మును తాము రక్షించుకొనవచ్చును. ఎందుకంటే అతడు అర్జునునితో ఈ విధంగా చెప్పెను, " నీవు ఘోరాతిఘోర పాపివైననూ, దైవ జ్ఞానము చేత నీయతిక్రమములన్నిటిని దాటి వెళ్తావు." కాని ఈ జ్ఞానమును పొందుట ఎట్లా అనే దానికి స్పష్టమైన వివరణ లేదు. గురువులనేక వివరణలనిచ్చారు. కృష్ణ మరియొకసారి, "ఈ లోకములో శుద్ధిచేసే దివ్యజ్ఞానముతో సమానమైన జ్ఞానము మరియొకటి లేదు. యోగాభ్యాసములో పరిపూర్ణుడైనవాడు కాలము గడచినకొలది దానిని తనలో కనుగొంటాడు." అని చెప్పిన విధంగా అది యోగా ద్వార వస్తుందని యోచించబడింది. అయిననూ, జీవితాంతము యోగాభ్యాసము చేసిన యోగులందరు బ్రహ్మతో ఏకత్వాన్ని వెదకినారు. క్రీస్తుయొక్క ఆహ్వానము చాల సరళముగానుండినయెడల, యోగాభ్యాసము ఖచ్చితంగా చాల కష్టతరముగా ఉండినది. చాలమంది తమ్మునుతాము తెలిసికొనుటకు ప్రయత్నించినారు, కాని

నిజంగా ఎవరు ఆ పనిని చేయగలిగినారు? ఖచ్చితంగా అతని గ్రామములో ఎవరును చేయలేకపోయినారు, అతడు విన్నవారిలోగాని, పూజారులలోగాని, జైజీయొక్క చిన్న తమ్ముడుతో సహా ఎవరునూ తమ్ముమతాము తెలిసికొనలేదు. అతడు ఫలితం లేకుండా వెదకిన ఆ అంతరంగ శాంతిని క్రీస్తు తన పాపములకొరకు చనిపోయెనని ఊరికే నమ్ముట ద్వారా దొరుకుతుందా? ఇది విపరీతమైనదిగా కనిపించింది. అయిననూ దేవుడు క్షమించినట్లైతే దొరుకుతుంది.

ఖచ్చితంగా క్షమాపణ అనేది ఉన్నట్లైతే, కర్మ అనేది చెల్లనిది మరియు అవతారమనే యోచనంతయు అర్థరహితమైనది. మరోజన్మలోనికెళ్ళే పునర్జన్మ చక్రము, కర్మను దాని ఋణమును నిర్ధారణ చేసే ఒక విధానము మాత్రమే. కాని క్రీస్తు పాపులకొరకు చనిపోయినందువలన దేవుడు వారిని రక్షించగలిగినాడు కాబట్టి కర్మ అనే దానికి మానవులను నిర్బంధించుటకు ఖచ్చితంగా ఏమి అధికారము లేదు. ఇదంతయూ ఆలోచించే సరికి అతని తల తిరిగినది.

అతని తండ్రి మరియు బాబాయిలు వారి వాడుకదారులతో సంభాషణలో మునిగియున్నప్పుడు వారిని విడిచి, పుస్తకములను మూసి వెంకటస్వామి బయటికి నడిచి వెళ్ళెను. మల్లెపూలయొక్క సువాసన గాలిలో అమితముగా నిండెను. అతడు బాగ శ్వాస తీసికొనెను. రెండు నల్లని పక్షులు ఒక అరచుచున్న కాకిని వెంటాడి వెళ్ళగొట్టుచుండుటను అతడు గమనించాడు. చేయుటకు ఒకేఒక్క పనియున్నది. అతడు చప్పట్లుకొట్టి ఒక సేవకుని పిలిచి, ఒక క్రొత్త నిబంధనను తీసికొని వచ్చుటకు ఆ అంటరానివాళ్ళ గ్రామమునకు పంపెను.

మొదట దానిని రహస్యముగా చదివెను. అతనికి చాల వరకు అర్థము కాలేదు. గాని క్రొత్త నిబంధనలోగల సందేశ సారాంశము క్రీస్తుయొక్క మరణము మరియు పునరుత్థానము ద్వారా రక్షణ అని తెలిసికొనుటకు గొప్ప గ్రహణ శక్తి అవసరము లేదు. అతడు ఎంత ఎక్కువగా చదివితే అంత పెద్దగా అతని అంతరాత్మ, " నీవు వెదకుచున్న రక్షణ ఇదే. నీవు ఎందుకు అంగీకరించవు? కృష్ణుడు నీతిమంతులను రక్షించుటకు వచ్చెను గాని వారికి ఏ రక్షణ అవసరము? నీ వంటి పాపులను ఎవరు రక్షిస్తారు, ఈ యేసు తప్ప?" అని చెప్పున్నట్లుగావుంది. ఈ ప్రశ్నతో అతడు

వారాల తరబడి పోరాడాడు.

అతడు ఒకప్పుడు భగవద్ గీతను చదివినట్లు, ప్రతి ఉదయము వ్యాపారముయొక్క కార్యాలయము తెరచినప్పుడు క్రమముగా క్రొత్త నిబంధనను బిగ్గరగా చదువనారంభించెను. అతని తండ్రి మరియు బాబాయిలు పట్టించుకోలేదు. ఫిర్యాదు చేయలేదు. వాడుకదారులు అక్కడనేయుండి అతడు చదివినంతసేపు వినుచుండెడివారు. గ్రామస్థులు, క్రొత్తవారు కూడ చతురస్రాకారపు స్థలము దాటి వస్తున్న అతని గంభీర స్వరాన్ని విని యేసు కథ ద్వారా ఆకర్షించబడినట్లున్నారు, వచ్చి ఆ ఇంటి ముందర నిలువబడేవారు.

మర్మమైన రీతిలో, మరుగైన రీతిలో అదే సమయములో దానికదే విరుద్ధముగా ఉండే భగవద్ గీతకు విభిన్నముగా, ఈ యేసు ఎంతో ప్రత్యక్షముగా మరియు సరళంగా మాట్లాడెను - మతము లేక సిద్ధాంతమును గూర్చి కాదుగాని ఆయన గూర్చియే: " నేను నశించినదానిని వెదకి రక్షించుటకు వచ్చితిని...నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారానే తప్ప ఎవరును తండ్రియొద్దకు రాలేరు... నేనును నా తండ్రియు ఒకటే... నేను అబ్రహామునకు ముందు ఉంటిని... లేఖనములను పరిశోధించుడి, అవి నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి... ప్రయాసపడి భారము మోపికొనుచున్న సమస్తమైన వారలారా, నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతినను గ్రహింతును... ఎవడైననూ దూహముగొవినయెడల నా యొద్దకు వచ్చి దాహము తీర్చుకొనుడి... నేను గొర్రెలకొరకు ప్రాణమిచ్చే మంచి కాపరిని... నేనే పునరుత్థానమును జీవమునైయున్నాను... సమాధులలోనుండి నా స్వరము విని బయటికి వచ్చే సమయము వచ్చుచున్నది... అప్పుడు అనేకులు నాతో చెప్పెదురు, ' ప్రభువా, ప్రభువా నీ నామమున అద్భుతములు చేయలేదా?' నేను వారితో ఈలాగందును, ' నా యొద్ద నుండి వెళ్ళిపొండి, నేను మిమ్మును ఎఱుగను...' నన్ను ప్రభువా అని పిలుచు ప్రతివాడు పరలోక రాజ్యములో ప్రవేశించడు, గాని నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే... నాయందు నమ్మిక యుంచుటే ఆయన చిత్తము."

యేసు జ్ఞాన మార్గమును బోధించుటలేదు, లేక కష్టతరమైన పనులను గూర్చి

కాదు, లేక ' ఓం' అనే అక్షరమును నిరంతరముగా ఉచ్ఛరించు మరియు యోగాభ్యాసము ద్వారా తన్నుతాను తెలిసికొనుట గూర్చి కాదు. ఇది చాలినంత స్పష్టముగా ఉన్నది. ఆయన వాక్యములు సరళతలతో తత్తరపడుచూ, ప్రత్యక్షంగా మొండిగా మాట్లాడడం అందరికి భయాన్ని పుట్టించేవిగా ఉండినవి: " తీర్పు తీర్చకండి, మీకును తీర్పుతీర్చబడును... నా మాటలు విని వాటిని గైకొననివాడు పునాదిలేని ఇసుకమీద తన ఇంటిని కట్టుచున్న బుద్ధిహీనునివలె ఉండును... నేను మీతో చెప్పిన మాటలు ఆ దినమున తీర్పు తీర్చును... నేను లోకమునకు వెలుగును." మనుష్యులందరు ఆయన సన్నిధిలో నేరస్థులుగా ఎంచబడినారు, అయినను ఆయనయందు విశ్వాసముంచి పశ్చాత్తాపపడినవారిని ఆయన క్షమించును.

వెంకటస్వామికి బోధించబడిన మతముతో యేసు చెప్పినదంతయూ విరుద్ధముగా నుండి అతనిని కలవరపరచింది. ప్రతి హిందవునికి సత్యమేమనగా అహంబ్రహ్మ; అతడే దేవుడు; కాని యేసు మనుష్యులందరిలో ఆయన మాత్రమే దేవుడని బోధించెను. ప్రతియొక్కడు పాపముచేత దేవునినుండి ప్రత్యేకించబడినవాడు. హిందూత్వముయొక్క లక్ష్యమేమిటంటే దివ్యజ్ఞానము ద్వారా మానవుడే స్వయంగా దేవుడనే వివేకమును కలిగియుండుట; ఆయనయందు విశ్వాసముంచుట ద్వారా దేవుని ప్రేమయొక్క ప్రయోజనములను పొందవలెనని యేసు మానవులను కోరెను. దేవుని కనుగొనుటకు ఒకడు తనలోనికి తాను చూచుకొనుటకు ఏర్పరచిన పద్ధతియే యోగా; మనుష్యులు వారి తట్టునుండి ఆయనవైపు తిరుగవలెనని యేసు బోధించెను. హిందూత్వము - యాత్రలు, ఆచారములు, ప్రార్థనల ద్వారా నీకు నీవే రక్షణను సాధించుకో అనే వ్యవస్థ. మనుష్యులు తమ్మునుతాము రక్షించుకొనుట అసాధ్యమని ఒప్పుకొని వారి పాపములకొరకైన అర్పణను అంగీకరించవలెనని యేసు చెప్పెను. కృష్ణ అర్జునునితో బ్రహ్మ తప్ప మిగతాదంతయూ భ్రమయని బోధించెను. చంపుట పాపము కాదు ఎందుకంటే ఒకడు భ్రమయైన శరీరమునే చంపుతాడుగాని చంపుటకు వీలుకాని ఆత్మను కాదు అని నిశ్చయతనిచ్చాడు. కాని యేసు వారి శత్రువులను సహితము ప్రేమించవలెనని బోధించెను. ప్రాణమును పెట్టాలి కాని ఇతరుల ప్రాణమును తీయకూడదు.

వారములు నెలలుగా గడచిపోయినవి, అయిననూ అతడు క్రొత్త నిబంధనను ప్రతిరోజూ బిగ్గరగా చదువుచుండెను. ఇప్పుడు క్రీస్తు మరియు కృష్ణ ఒకే దేవుని వివిధ అవతారములు కాదని ఒప్పించబడ్డాడు. భారతదేశములో వందలాది గురువులు " క్రీస్తు ఆత్మ" యొక్క కడపటి అవతారములని చెప్పుకొనిరి. వారందరు సరియైనవారు కాలేకపోయినారు. ఎవరైనా ఉన్నారా? బైబిలు గ్రంథ ప్రకారము లేరు. ఈ గ్రంథము బెత్లెహేములో కన్యక ద్వారా క్రీస్తు పుట్టుక, ఆయనను మొదటిసారిగా ఈ లోకమునకు అవతారముగా కాదుగాని ఒకేసారి మన పాపములకొరకు చనిపోయి రక్షణ కార్యమును ఒక్కసారిగా ముగించే విధంగా దేవుడు మనిషిగా అయినాడు అని చెప్తుంది.

యేసు ఒకేఒక్క మార్గమని ఆయన చెప్పెను... ఒకవేళ అది నిజమైనయెడల కృష్ణుడు తప్పు. వారిద్దరును సత్యముగా ఉండలేరు. ఈ తర్కమునుండి తప్పించుకొనుటకు వెంకటస్వామి వారముల తరబడి దీనిని గురించి తీక్షణంగా ఆలోచించెను. గాంధీ హిందువుడుగా ఉంటూ యేసును ఘనమైనవాడుగా మెచ్చుకొన్నాడు. దీనిని గురించి వెంకటస్వామి గంభీరంగా ఆలోచిస్తూ గాంధీని అతడు అంతగా గౌరవించినందువలన ఇది అతనికి అర్థము కాలేదు. యేసు మరియొక దేవుడు మాత్రమే అయితే ఆయనను గూర్చి ఎందుకు ఇంతగా పట్టించుకోవాలి? హిందూత్వములో ఇప్పటికే చాలినదానికంటె ఎక్కువగా దేవుళ్ళున్నారు. యేసుయొక్క అసమానతయే (ప్రత్యేకతయే) ఆయనను అంత కోరదగినవానిగా చేసింది. ఆయన మాత్రమే మన పాపములకొరకు చనిపోయి, పునరుర్థానుడై ఆయనయందు విశ్వాసముంచిన వారికందరికి క్షమాపణను మరియు నిత్యజీవమును వాగ్దానము చేసెను. అటువంటి దేవుడు మరియొకడు లేడు! యేసు ఆయన చెప్పినదంతయూ నిజమైతే ఇతరులందరూ అబద్ధికులే.

అదియొక వివాదము. అంటరానివాళ్ళు దేవుని హత్తుకొనుట చాల తప్పు. కాని మన పాపములకొరకైన యేసు మరణము ఒకే మార్గ మైతే, పరిపూర్ణ యోగాభ్యాసము, గంగా నదిలో పవిత్ర స్నానాలు, విగ్రహాలకు అర్పణలు, మర్మజ్ఞానమును పొందుటకు ప్రయత్నించుట మరియు ధ్యానము ద్వారా దైవము తానేనన్న జ్ఞానము పొందుట - ఇదియంతయూ " వేరొక దారిలో వచ్చుచున్న దొంగయు,

దోచుకొనువాడు" ( యోహాను 10:1) అని యేసు చెప్పినది మాత్రమే అయివుంటుంది. అది యేసును అంగీకరించుటకు చనిపోవుట, ఒకడు జీవించినట్లుగా జీవితములో చనిపోయి యేసుకొరకు జీవించుట. యేసు శిష్యుడు కావలెనంటె తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువ నెత్తికొని ఆయనను వెంబడించవలెనని చెప్పెను. వెంకటస్వామి భయపడెను. ఇది అంగీకరించాలంటే యేసు కొరకు అన్ని విడిచిపెట్టాలి.

గొప్ప కష్టసమయములు, ఊహించని మరియు సరళమైన రీతులలో పరిష్కారమగును. అతడు యథా రీతిగా క్రొత్త నిబంధనమండి బిగ్గరగా చదువుచుండెను. అనేకమంది వాడుకదారులు వినుచుండిరి. అతడు హెబ్రీ పత్రికలో ఎనిమిదవ అధ్యాయమును చేరుకొనెను. అనేక వచనములవలె ఆ పుస్తకముయొక్క స్వంతదారుడు ఎఱ్ఱ సిరాతో 12వ వచనము క్రింద గీత గీచెను అది ఎంతో ముఖ్యమైనదిగా తోచినందువలన వెంకటస్వామి రెండు సార్లు దానిని చదివెను. " నేను వారి దోషముల విషయమై దయకలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను." అతడు ఆ మాటలను మరల చూచెను. మరియు అతని అంతరాత్మ అతనితో ఏదో చెప్పింది, " అవును, నేను దానిని నమ్ముతాను. దేవుడు నన్ను క్షమించగలడు ఎందుకంటే యేసు నా పాపములకొరకు చనిపోయెను."

" నేను వారి దోషముల విషయమై దయకలిగి ఉంటాను." అతడు నీతిమంతుడుగా అగుటకు ఎంతోకాలంగా ఎంతో కష్టపడి పోరాడాడు కాని ఫలితం శూన్యం. అతనికి దేవుని దయ మరియు క్షమాపణ ఎంత అవసరము! అతనికి అతని యోగ్యతమీదకాక అతని స్థానములో చనిపోగలిగిన వ్యక్తియొక్క త్యాగము మీద ఆధారపడిన రక్షణ అవసరము. "... వారి పాపములను వారి దోషములను జ్ఞాపకము చేసికొనను." ఆ వాగ్ధానము అతని భయమును తీసివేసినది. అది ఎప్పటికి పరిష్కారమైపోయినది.

" ప్రభువా, నీకు వందనములు," అని తనలోతాను చెప్పుకొనెను " నీకు వందనాలు." ఈ కష్ట సమయము దాదాపు అతడు తెలిసికోకుండానే గడిచి పోయినది.

విగ్రహ పూజాస్థలము చుట్టు తిరగడానికి ఇక ఏ కారణములేదు, లేక తినలేని దేవుళ్ళకు కొబ్బరికాయలు అర్పించనవసరములేదు, లేక అతని నుదుటిమీద మరియు మెడమీద బూడిదతో బొట్టు పెట్టుకొని చెక్క మరియు రాతితో చేయబడిన ప్రతిరూపములముందు సాష్టంగపడవలసిన అవసరములేదు. వారు భోజనము చేసే గదిలో ఒక మూలకు పూజకొరకు పెట్టబడిన కుటుంబ దేవతా విగ్రహములను ఇక ఎంతమాత్రమును ఆరాధించలేదు, కుటుంబముతో చేసే పూజను మానుకొన్నాడు, మరియు ప్రతివారము రుసుము(ఫీజు) కొరకు ప్రత్యేక మంత్రములతో వ్యాపారమును ఆశీర్వదించుటకు పండితుడు వచ్చినప్పుడు, అతని పరలోకపు తండ్రితో మాట్లాడుటకు అతడు బయటికి నడిచి వెళ్ళేడివాడు. మండుచున్న సూర్యుని క్రింద ఉదయకాలపు మంచు మాయమయినట్లు అతనిలోనున్న నరక భయము మాయమైపోయినది.

క్రొత్త నిబంధన అతని ఆత్మకు ఆహారమైనది కాని అతనికి అర్థము కానిది కూడా చాల ఉన్నది. ఒక రోజున మార్కు సువార్త 1:6 లో అతడు గమనించిన రీతిగా: " నమ్మి బాప్తస్మము పొందినవాడు రక్షించబడును; నమ్మని వానికి శిక్ష విధింప బడును" (1రవ వచనము). " బాప్తిస్మము" అనే మాట తర్జుమా చేయబడలేదు ఎందుకంటే తెలుగులో దానికి సమానమైన (సరియైన) మాట లేదు. దాని అర్థమును అతడు ఎట్లా కనుగొనగలడు? ఏమైనా సరే అతడు కనుక్కోవాలి.

మార్గములో ఆశ్చర్యపోతున్నవారి కళ్ళను ఆకర్షించుచూ అంటరాని వాళ్ళ గ్రామముగుండా వారి గుడివైపు వెళ్ళుటకు తీర్మానించుకొన్న ఆ మధ్యాహ్నము అతనిలో వ్యక్తపరచలేని భావోద్రేకములు అలలవలె పైకెగసి పడినవి. క్రిందుగా ఉన్న ద్వారమును తెరచి ఇరుకుగానున్న స్థలములోనికి శంకించుచూ వెళ్ళి ఎత్తుగానుండిన పైకప్పును, నల్ల రాయితో కట్టబడిన కట్టడమును సంశయముతో చూచుచూ నిలువబడెను. ఇద్దరు బాలురు గుడి ప్రక్కన ఒకరినొకరు ముందుకు వెనుకకు వెంటాడుకొనుచునుండిరి. వెంకటస్వామి వారిని పిలిచి పూజారి ఎక్కడ ఉంటాడని వారినడిగెను. అది సరియైన పదమో కాదో అతనికి తెలియదుగాని అతనికి తెలిసినదంతయూ అదే. వారికి స్పష్టంగా అర్థమైపోయింది, వారు వెంటనే

కట్టడము వెనుకకు వెళ్ళి కొన్ని నిముషములలో పొట్టిగా, బలంగానున్న యాభై సంవత్సరాల మనిషిని వెంటబెట్టుకొని వచ్చిరి. అతనిని గుడి ప్రక్కనేమున్న బడికి ప్రధానోపాధ్యాయుడుగా వెంకటస్వామి గుర్తించాడు. అతడు కొన్నిసార్లు అతని బాబాయి తెరుకలయినుండి సరుకులు కొనుటకు వచ్చేవాడు. "చెప్పండి?" అని అతడు అప్పులిచ్చే గొప్పవాని కుమారుడు మరియు ఉన్నత కులమునకు చెందిన హిందువుని దర్శనమును చూచి నిస్సందేహముగా కలవరపడి అడిగెను.

" నేను క్రైస్తవుడనవ్వాలనుకొంటున్నాను" అని సరిగ్గా విషయానికొచ్చే ప్రయత్నములో వెంకటస్వామి చెప్పెను: " నేను యేసునందు విశ్వాసముంచుచున్నాను - కాని నేను ఇంకనూ దీనిని చేయలేదు..." అతడు క్రొత్త నిబంధనను బయటికి తీసి మార్కు 16:16 ను తెరచి అతనికి అర్థము కాని మాటను చూపించెను.

ఆ ప్రధానోపాధ్యాయుని కలవరముతో కూడిన భావ వ్యక్తీకరణ అపనమ్మకముతో కూడిన ఆశ్చర్యముగా మారినది. " నీవు బాప్తిస్మము పొందాలని కోరుచున్నావా?"

" అవును, దాని అర్థమేమి?"

" పాదిరి నీ నుదుటి మీద నీళ్ళు చల్లుతాడు... నీవు సంఘములో చేరవచ్చును... ఇదేనా నీకు కావలసినది?" సంశయముతో కూడిన అతని చూపులు బహిరంగ ఆశ్చర్యమునకు మారినవి.

వెంకటస్వామి తల ఊపినాడు. " ఆ మాటకు అర్థమేమిటో అదే చేయాలనుకొంటున్నాను!"

" నేనొక ఉపదేశకుడను మాత్రమే," అతడు క్షమాపణ అర్థించే విధంగా జవాబిచ్చెను. ఇంకనూ ఆశ్చర్యముతో కూడిన అతని సంతోషపు చూపులలో చిరునవ్వు వ్యాపించడం మొదలైనది. " నేను ఎవరికిని బాప్తిస్మమియ్యలేను. పాదిరి మాత్రమే దానిని చేస్తాడు."

" అవును... పాదిరి. ఆయనకొరకే నేను ఆ బాలురను అడిగాను."

" ఆయన ఇక్కడ లేడు. నెలకు ఒక్కసారే వస్తాడు"

" అయ్యో," అని వెంకటస్వామి విచారంగా అన్నాడు. " నేను ఈ దినమే దానిని చేయాలనుకొన్నాను. ఇప్పుడే!"

" నన్ను క్షమించండి. ఆయన మళ్ళీ వచ్చినప్పుడు మిమ్మును పిలువమంటారా?"

" అవును. దయచేసి!"

అతడు ఇంటికి వచ్చి గంట కూడా కాలేదు పాదిరి అనుకోకుండా వచ్చి ఆయనను చూచుటకు వేచియున్నాడని కబురు వచ్చింది. వెంకటస్వామి ఉద్రేకముతో ఆయాసపడుచూ, ఇంటినుండి అతి త్వరగా బయలుదేరి గుడికి చేరుకొన్నాడు. పొడవైన తెల్లని వస్త్రమును చుట్టుకొన్న ఒక ఎత్తైన సన్నని మనిషి బడి పంతులుతో మాట్లాడుచూ చిన్న గుడియొక్క ద్వారములో నిలువబడియుండెను. వెంకటస్వామి ఇరుకైన ద్వారముగుండా వచ్చినప్పుడు ఆయన పైకి చూచి ప్రేమతో చిరు నవ్వు నవ్వెను. అతనికి గల పెద్దగడ్డము, అతడు అతని గురువువలె కన్పించులాగున చేసింది.

" ఆహా, నీవే అయిఉండవచ్చును" అని అతడు దయతో కూడిన స్వరముతో అన్నాడు. " నీవు బాప్తిస్మము తీసికొనగోరుచున్నావు అంతేనా?"

" అవును! నేను యేసును నమ్ముచున్నాను, కాని నేను ఇంకను దానిని చేయలేదు మరియు నేను తప్పక చేయాలని ఈ పుస్తకము చెప్పుచున్నది."

" అది నిజమే... కాని మేము నీకు ఇప్పుడే బాప్తిస్మము ఇవ్వలేము. మొదట నీవు

అపొస్తలుల బోధ, పది ఆజ్ఞలు మరియు ఉపదేశములు ఆరు నెలల్లో నేర్చుకోవాలి."

" నేను ఆ విషయాలను నేర్చుకొంటాను." అని పాదిరి చేతులు పట్టుకొని వెంకటస్వామి ప్రాధేయపడుచూ వాగ్ధానము చేసెను. " కాని నేను ఆరు నెలలలోగా చనిపోతే నా అవిధేయతకు ఎవరు బాధ్యులౌతారు? లేదు! నేను ఇప్పుడే బాప్తిస్మము తీసికోవాలి!" పాదిరి తప్పించుకొనలేని వ్యక్తిగా కన్పించాడు. "అది చాల అక్రమముగా ఉండును. ఆరు నెలలు అంత ఎక్కువ కాదు."

"ఈ గ్రంథము చెప్పేది నేను తప్పక చేయాలి!" అని వెంకటస్వామి వక్కాణించాడు. " దయచేసి నన్ను అవిధేయుడుగా చేయకండి!"

ప్రక్కనే నోరు తెరచుకొనియున్న ఉపదేశకునివైపు నిస్సహాయంగా చూచుచూ, తిరిగి వెంకటస్వామి వైపు దృఢ నిశ్చయముతో చూచి, కలవరముచెందిన పాదిరి తన పట్టు విడిచి, ఊపిరి పీల్చుకొని మెల్లని స్వరముతో ఈ విధంగా చెప్పెను, " సరె, నేను అటువంటి పని ఎప్పుడును చేయను, కాని..." అతడు ఉపదేశకుని వైపు తిరిగి, " గంట కొట్టండి. సంఘమంతయూ కూడుకొనిన తర్వాత మనము బాప్తిస్మము ఇచ్చెదము!"

ఇంగ్లాండులోనున్న గురు పీఠమునుండి స్థాపించబడిన నియమములు, అత్యున్నతమైన సర్వాధికారికి విధేయత చూపుటకు ఒక దృఢభక్తిగల యౌవనస్థునికి వీలు కల్పించుటకు ప్రక్కకు నెట్టబడినవి. ఇంగ్లాండు సంఘములో చేరుటకు అదియొక అశాస్త్రీయమైన పద్ధతి - కాని వెంకటస్వామికి దేనిలోనో సభ్యత్వము తీసికొనుచున్నాడని తెలియదు. నిష్ఫలితముగా చాలకాలము సేవించిన అబద్ధపు దేవుళ్ళనుండి తిరిగిన అతనికి ఇప్పుడు తన రక్షకుడు మరియు ప్రభువైన యేసుకు విధేయుడు కావలెనని కోరుట తప్ప చాల తక్కువ తెలుసు.

ముందు హిందువుడుగానుండి బాప్తిస్మము తీసికొన్నవారికి క్రైస్తవ నామము నిచ్చుట ఒక ఆచారము. ఈ యౌవనస్థుని అపూర్వమైన దృఢభక్తి కారణంగా పాస్టర్ జోసెఫ్ అతనికి ప్రసిద్ధుడైన అపొస్తలుని ' పౌలు ' అనే పేరుతో నామకరణము

చేసెను. వెంకటస్వామికి ఆ పేరు అర్థము కాలేదు. అతడు ఆ గ్రంథమునకు మరియు ఆయన ప్రభువునకు విధేయుడైనాడని మాత్రమే తెలుసు. అతడు చెప్పనశక్యముకాని సంతోషముతో ఇంటికి తిరిగి వెళ్ళెను.

అంటరాని వాళ్ళతో నిండిన ఆ గుడికి తిరిగి వెళ్ళుట అంత సులభతరము కానప్పటికిని వెంకటస్వామి ప్రతి ఆదివారము క్రమముగా గుడికి వెళ్ళనారంభించెను. అతనికి తెలిసినంతవరకు ఈ ప్రపంచములో యేసును వెంబడించుటకు తన దేవుళ్ళను విడిచిన ఉన్నత కులమునకు చెందిన హిందువుడు అతడు మాత్రమే. ఆ చిన్న గుడిలో తనంతటతాను ఒక మూలకు కూర్చొని ప్రార్థన మరియు పాటలలో ఇతరులతో కలిసేటప్పుడు తన్నుతాను దూరముగా ఉంచుకొనేవాడు. అతడు ఎక్కడికి వెళ్ళింది తన కుటుంబ సభ్యులకు తెలుపోలేదో లేక ఎవ్వరు అతనిని పట్టించుకోలేదో అతనికి తెలియదు గాని ఎవ్వరును అతనిని ఏమి ప్రశ్నలు అడుగలేదు.

అతడు బాప్తిస్మము పొందిన కొన్ని నెలల తర్వాత, అతడు తెచ్చుకొనిన క్రొత్త నిబంధనను బిగ్గరగా చదువుచున్నప్పుడు గ్రామస్థులు మరియు వాడుకదారులు వినుచుండగా ఎఱుపు రంగుతో గీత గీచిన మరియొక వచనము వెంకటస్వామి దృష్టినాకర్షించినది. అతడు మునుపెన్నడు ఎందుకు గమనించలేదోయని ఆశ్చర్యపడెను. " కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి: పాతవి గతించెను, ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను." (2 కొరింథీ. 5 :17). తర్వాత రికార్డులు (వ్రాసిన పుస్తకములు) తీసి పనిచేయుచున్నప్పుడు ఆ వచనము అతని విషయములో సత్యమైనదేనాయని అతడు ఆలోచించెను. అతడు యేసునందు విశ్వాసముంచెను గాని అతడు క్రొత్తవ్యక్తియేనా? వెనక్కు తిరిగి చూచినప్పుడు సమస్తమును మారినట్లతడు చూడగల్గినాడు. యేసు తన ప్రభువైనప్పటినుండి ఒక రూపాయి కూడా అతడు దొంగిలించలేదు మరియు నరకమంటె అతనికింక భయములేదు. పగలు, రాత్రి గ్రహింపశక్యముగాని శాంతి అతనికి కావలికాయుచున్నది. " నేను తప్పక నిజ క్రైస్తవుడుగా ఉండాలి! " అని అనుకొన్నాడు. " నా పాత జీవితము పోయినది. ఈ గ్రంథము చెప్పుచున్నట్లు నేనొక క్రొత్త వ్యక్తిని!"

ఈ మంచి సంగతిని తనమట్టుకు మాత్రమే ఉంచుకొనలేకపోయినాడు. ఇతరులు కూడా ఏ విధంగా నిత్యజీవమును పొందగలరో వారికతడు తప్పక చెప్పాలి.

" నేను వెదకుచున్న రక్షణను కనుగొన్నాను!" అని మరుసటి ఉదయము జైజీ సూర్యుని ఆరాధించుచూ పెరటిలో కూర్చొనియున్నప్పుడు ఆతురతగా చెప్పెను.

ఆమె అతనివైపు తిరిగి ప్రేమ రహితంగా తేరి చూచింది. ఇటీవలే ఆమె కళ్ళు ఒక మసక పొరతో కప్పబడినవి. అయిననూ, ఇటువంటి సమయాలలోకూడా ఆమె కళ్ళలో ఆమె పాత 'యుక్తిని చూడగలిగేవారు. ఆమె కటువుగా మాట్లాడింది. " ఒక కోతి చెడినప్పుడు, అది అన్నిటిని చెరుపుతుంది!" అని నేల మీద ఉమ్మివేసి ఆమె తన సూర్యారాధనకు మరల తిరిగింది. ఆమె " ఓం శివ, ఓం శివ, ఓం రామ...రామ, రామ, రామ," అని పదే పదే చెప్పుచున్నప్పుడు ఓపికతో వేచియుండి, "... మీరు ప్రార్థన చేయునపుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాట్లాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు" (మత్తయి 6:7) లో యేసు తన శిష్యులతో చెప్పిన మాటలను గురించి ఆలోచించెను. ఈ నిరీక్షణలేని ఆచారమును ఆమె కొనసాగించుట చూచినపుడు అతనికి బాధ కలిగింది. రామ పేరును వ్రాయుటకు వ్రేళ్ళు ఇటీవలె వంకరపోయినందువలన, ఆమె ఆ పేరును మరియు ఇతర దేవుళ్ళ పేర్లను, ' ఓం ' అనే ఆ అక్షరమును దాదాపు దినమంతయు ఉచ్చరించుచుండెడిది.

ఆమె మాట్లాడడం మానివేసి తర్వాత అతడు ఇంకనూ అక్కడనే ఆమె ప్రక్కన నిలువబడియుండుటను చూచి ఆశ్చర్యముతో అతనివైపు చూచి రెప్ప వేసెను. " ఈ కోతి విషయంలో ఏమి చెడు జరిగింది?" అని అతడు ఆమెనడిగెను.

ఆమె ఏమియు చెప్పలేదు. అహంకారముతో ఆమె అతనివైపే తేరి చూచుచున్నందువలన అతడు పట్టుదలతో, " నేను నా చదువులో తప్పిపోయినప్పుడు, చెడు సహవాసములో ఉన్నప్పుడు, త్రాగినప్పుడు, దొంగిలించి ఆ దొంగతనమును కప్పిపుచ్చుకొనుటకు అబద్ధమాడినప్పుడు ఈ కోతి

చెడిపోలేదా?"

ఆమె ముఖమును త్రిప్పివేసికొంది. " నీవు ఈ తక్కువ కులపు మతమును చేరితివి!" అని తిరస్కార స్వరముతో అనెను. " నీవు ఎక్కడికి వెళ్తున్నావో మాకెవరికి తెలియదనుకొంటున్నావా? మన కుటుంబానికది అవమానకరము!"

" నేను అంటరాని వాళ్ళను అంటుకోను కాబట్టి నేను మను నియమాలలోనే ఉన్నాను. నేను నా మట్టుకు అందరికి దూరంగా ఒక మూలకు కూర్చొని ఉంటాను."

" నీవు అంటుకొన్నది వారి మతాన్ని, అది అంతకంటె హీనము. శరీర మలినము మరియొక అవతారముతో శుద్ధి చేయబడును. కాని ఆత్మకు అంటుకొనిన రోగములనుండి శుద్ధి కావడానికి ఎన్నో జన్మలు పడుతుంది."

" నేను నిజమైన దేవుని కనుగొన్నాను!" అని అతడు ఆత్రుతగా చెప్పెను. " నాకు శాంతి దొరికింది! నరకమంటె భయములేదు, దానిచేత నేనెంత బాధించబడ్డానో నీకు తెలుసు." అతడు ఆమె చేతిని నెమ్మదిగా పట్టుకొన్నాడు. " జైజీ, రామ పేరు 100 మిలియన్ల సార్లు వ్రాయకుండానే రక్షణ ఉంది. యేసు, నిజమైన దేవుడు. మన పాపముల కొరకు చనిపోయెను. ఆయన యందు నమ్మకముంచు! క్షమాపణ ఉంది! " హఠాత్తుగా అతనికి వచ్చిన ధైర్యానికి ఉలిక్కి పడ్డాడు. అతడు ఆమెతో ఆ విధంగా మాట్లాడడం ఊహించలేని విషయం గాని అతడు కరుణా తరంగాలచే ఆవరించబడెను. ఆమె నెలనెలకి బలహీనమగుచూ రామ నామమును చాలినన్ని సార్లు వ్రాయలేక పోతుందని ఆమె తెలిసికొన్నది. అతడు కనుగొన్న రక్షణను ఆమెకూడా పొందాలని ఆశించుచున్నాడు.

ఆమె ముఖాన్ని సూర్యుని వైపు ఎత్తి, " హరే కృష్ణ, హరే రామ" అని మరల బిగ్గరగా ప్రార్థించుట మొదలు పెట్టియుండెను; మరియు అతడు ఇంకా మాట్లాడడం వ్యర్థమని తెలిసికొన్నాడు. ఆమెకు ఎందుకు అంత కోపం వచ్చింది? హిందూత్వము మతములన్నిటిని ఎంత సహిస్తుందో ఆమె అతనికి ఎన్నో సార్లు చెప్పింది. జైజీ ఎప్పుడునూ వినాలనుకోలేదు... కాని రక్షణను ఆరాటముతో వెదకేవారు ఆ

గ్రామములో లేరా? దేవాలయ ఆచారము వలన అతడు వెదకిన శాంతిని పొందిన వారెవరునూ అతనికి తెలియదు. అతని జీవితాన్ని మార్చిన శుభవార్తను అతడు వారికి చెప్పాలి. " పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను. ఈ వార్త నమ్మదగినది!"

అతడు మొదటి సారిగా పాపులకు రక్షణను గూర్చి ఎవరో వీధులలో ప్రకటించుచుండగా వినెను కాబట్టి అదే ఇతరులుకు చెప్పుటకు సరియైన మార్గమని అనుకొనెను. జైజీ అతనిని తిరస్కరించిన మరుసటి రోజు, వ్యాపారములో ఏమియు జరగనప్పుడు మరియు అతని లెక్కలు సరిగ్గా ఉన్నప్పుడు, అతడు క్రొత్త నిబంధనను బయటికి తీసికొని వెళ్ళి చతురస్రాకారపు స్థలమునకు ఎదురుగానున్న ఇంటిముందు నిలువబడి అతడు చిన్న గుడిలో నేర్చుకొన్న పాటను బిగ్గరగా పాడనారంభించెను. కుతూహలంగా ఉన్న గ్రామస్థులు గుమి కూడుటకు ఎంతో సమయము పట్టలేదు. అతడు గ్రంథమును తెరచి యోహాను సువార్తలో మొదటి పద్నాలుగు వచనములు చదివి, వాటి అర్థమును వివరించుటకు ఆరంభించెను. వినేవారు నిశ్శబ్దులై ఉండుటవలన అతడు చెప్పేదానికి వారు సరియైన రీతిలో స్పందిస్తున్నారో లేక వ్యతిరేకిస్తున్నారో తెల్పి చెప్పడం కష్టమైపోయినది. ఆ మిషనరీ చెప్పిన రీతిగా బైబిలును వివరించుటకు సరిపోయినవాడు కాదని అనుకొని, వెంకటస్వామి అతనికి వ్యక్తిగతంగా ఏమి జరిగిందో చెప్పెను: అతడు శాంతిని కనుగొనలేక ఏ విధంగా హిందూ సిద్ధాంతములో ప్రతిదానిని ప్రయత్నించాడో మరియు యేసు ఏ విధంగా అతనిని రక్షించాడో చెప్పాడు. హఠాత్తుగా ప్రక్కనే ఉన్న శూద్ర కులములోనుండి స్థూలకాయుడైన ఒక రైతు గుంపులోనుండి బయటికి వచ్చి అతని చేతిని గట్టిగా పట్టుకొనెను.

" మాకు అంటరానివాళ్ళ దేవుడు వద్దు" అని వెంకటస్వామి ముఖము మీద కొట్టి అరచెను. ఎవరునూ కలుగజేసికొనుటకు కదలలేదు. వెంకటస్వామి కూడ ఎదిరించలేదు. యేసు ఈ విధంగా జరుగుతుందని చెప్పింది ఇదికాదా? " వెళ్ళి నీకు చెందిన అంటరాని వాళ్ళతో నివసించు! " అని అతడు క్రింద పడేవిధంగా ఇంకా ఎక్కువ దెబ్బలు కొట్టుచూ ఆ రైతు అరిచాడు.

" ఆగు! " అని అతని తండ్రి గంభీర స్వరముతో అరవడం సగము స్పృహలోనున్న అతడు విన్నాడు. " అతని నుండి దూరంగా పో!"

బాధతో ఇంటివైపు తిరుగుచూ, వెంకటస్వామి తండ్రి గుంపు గుండా నెట్టుకొని వెళ్ళడం, అతని బాబాయిలు అతని వెంబడించడం వెంకటస్వామి చూచెను. మరియు అతనిపైబడి కొట్టినవాడు పారిపోవుచున్నాడని తెలిసికొన్నాడు. " నీవు గుప్తుల పేరుకు అవమానము తెచ్చావు! నీవు ఈ ఇంట్లో ఉండాలనుకొంటే, ఈ దినమున చేసినది మరల ఎప్పుడునూ చేయకూడదు. అర్థమైందా?" అని వెంకటస్వామి తండ్రి ఇటుఅటు కోపంగా నడుచుచూ కఠినంగా మాట్లాడు చున్నప్పుడు " ఈ యేసునుగూర్చి ఇంక మాట్లాడవద్దు! వింటున్నావా?" అని వెంకటస్వామి తల్లి ఒక తడి బట్టతో రక్తము కారుచున్న అతని ముక్కును తుడుచుచుండెను.

వెంకటస్వామి " నాకర్థమైంది, నాన్న." అని తల ఆడించాడు.

వెంకటస్వామి అంతరాత్మలో అనేక దినములు ఒక పోరాటము చెలరేగినది. అతడు తన తండ్రికి విధేయత చూపించాలి కాని వారి పాపములు కూడ క్షమించబడే విధంగా అతడు ప్రతివారికి యేసునుగూర్చి చెప్పే బాధ్యత కూడ ఉన్నది. అనుకొనని రీతిగా, కొన్ని దినములైన తర్వాత ఈ తీర్మానము అతని చేతిలోనుండి తీసివేయబడినది.

పాలు తెచ్చుటకు వేకువ జామున ఓడరేవు బయటనే ఉన్న శూద్ర సమాజమునకు అతడు వెళ్ళెను. ఆ పాల క్రేంద్రపు గొల్లవాని భార్య ఎక్కువ జ్వరముచేత బాధపడుచూ, పాలు తెచ్చుటకు మంచమునుండి లేచి వెళ్ళుటకు కూడ శక్తిలేక చాల బలహీనముగానుండెను. " నీవు జబ్బుగా ఉన్నావా?" అని ఆమె నిండు కుండతో వచ్చినప్పుడు ఆమెను గూర్చి చింతించుచూ అడిగెను. " నీ చెంపలమీద జ్వరము మండుట చూచుచున్నాను."

" అవును, రాత్రి జ్వరము వచ్చినది. ఈ రోజు అది ఎక్కువైనది." " రోగులను

స్వస్థపరచే ఆయన నాకు తెలుసు!" అని అతడు అనాలోచితముగా ఆతురతతో అనెను. ఆ ముందు రోజే పేతురు అత్త తీవ్రమైన జ్వరముతో రోగియైయున్నప్పుడు యేసు ఏ విధంగా ఆమెను స్వస్థపరచెనో అది అతడు క్రొత్త నిబంధననుండి బిగ్గరగా చదువుకొనెను.

వెంకటస్వామి ఆమె నుదుటిమీద చెయ్యి పెట్టి చిన్న ప్రార్థన చేసినాడు. " యేసు ప్రభువా, పేతురు అత్త కల్గియున్నట్లే ఈ స్త్రీ కూడా తీవ్రమైన జ్వరము కలిగియున్నది. ప్రభువా, ఆమెను కూడా స్వస్థపరచుట ద్వారా ఆమెకు నీ ప్రేమను చూపించు. ఆమెన్"

ఆమె " నేను బాగు పడ్డాను! " అని ఆనందముతో నవ్వుచూ అరచెను. "ఏమండి!" (భర్త) అని ఆమె బిగ్గరగా అరచింది. " ఇక్కడికి రండి! నేను బాగుపడ్డాను! దేవుళ్ళు నన్ను స్వస్థపరచారు!"

" అది దేవుళ్ళు కాదు, " అని వెంకటస్వామి త్వరగా జవాబిచ్చాడు. " మన అందరికి సృష్టికర్తయైన నిజమైన దేవుడు ఒక్కడే ఉన్నాడు. ఆయన మన పాపములకొరకై మరణించుటకు ఒక మానవునిగా ఈ లోకమునకు వచ్చెను. ఆయన పేరు యేసు. ఆయన సమాధినుండి బయటికి వచ్చి ఈ దినమున సజీవుడుగా ఉన్నాడు. ఆయన నిన్ను స్వస్థపరచెను. ఆయనకు వందనాలు చెల్లించు!"

కొన్ని గంటలలోగా ఈ అద్భుత వార్త గ్రామమంతయు వ్యాపించెను. రోగులు వెంకటస్వామియొద్దకు ప్రార్థనకొరకు రావడం మొదలు పెట్టారు. అతడు ప్రార్థన చేసినప్పుడు వారు స్వస్థపరచబడ్డారు. అతడు గ్రామములోనికి వెళ్ళినప్పుడెల్లా ప్రజలు అతని చుట్టు గుమి కూడి రోగులను స్వస్థపరచే ఈ యేసును గూర్చి ప్రశ్నలు అడుగుచుండిరి. వెంకటస్వామి మరల అతని ఇంటియెదుట మరియు గ్రామములో ఇతర వీధులలో ప్రకటించుచూ కనిపించెను. జోసెఫ్ పాదిరి తిరిగి తరువాతి నెల దగ్గరనున్న చిన్న గుడికి వచ్చినప్పుడు వెంకటస్వామి అతనికి ఒక ఆశ్చర్యాన్ని కల్గించాడు. దాదాపు ఇరువైయైదు మంది శూద్రులు బాప్తిస్మము తీసికొనవలెనని కోరియుండిరి. సంఘమంతయు ఆశ్చర్యచకితులై కూర్చొని

అంటరాని వాడైన జోసెఫ్ పాదిరి అతని తడి వేళ్ళతో శూద్రుల నుదుటిని ముట్టి, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామమున వారికి బాప్తిస్మమిచ్చుటను చూచుచుండిరి.

సంవత్సరాల తరబడి అతడు ఎరుగని క్రొత్త ఉత్సాహమును కలిగి, అందరు వెళ్ళిపోయిన తర్వాత జోసెఫ్ పాదిరి చాలసేపు వెంకటస్వామితో మాట్లాడు చుండెను. " వచ్చే వారము నేను దగ్గరలోనున్న ఇంకొక గ్రామమును దర్శించడానికి వెళ్తున్నాను. నీవు నాతో తప్పక రావాలి. మనము అక్కడ కూడా ప్రకటించెదము. అక్కడ చాల మంది శూద్రులు నివసిస్తున్నారు. నీ కులమునుబట్టి నా కంటె ఎక్కువ నీకే విందురు."

వెంకటస్వామి చాల సంతోషపడ్డాడు. " అవును, నేను వెళ్ళుటకు ఇష్టపడుచున్నాను. యేసు నా కొరకు ఏమి చేసెనో చెప్పుటకు నా హృదయము పొంగి పొర్లుచున్నది!"

చాల కృతజ్ఞతతో వెంకటస్వామి, హిందూ దేవుళ్ళు మరియు పవిత్ర శాస్త్రములు అతనికి ఏ విధంగా సహాయము చేయలేదో, అతని జీవితము ఏ విధంగా మరి ఎక్కువ పాపభూరితంగా మరియు వెలితిగా అయిందో , అప్పుడు ఏ విధంగా అతని పాపములకొరకు చనిపోయిన నిజమైన దేవుని కనుగొన్నాడో, ఇప్పుడు క్షమించబడి ఎంతో కాలంగా వెదకుచున్న శాంతిని ఏ విధంగా పొందెనో ప్రక్కనున్న గ్రామములో చెప్పెను. ఆ గ్రామములో దాదాపు ముప్పై మంది శూద్రులు యేసునందు విశ్వాసముంచి వారు కూడా జోసెఫ్ పాదిరి చేత బాప్తిస్మము పొందిరి.

" నీవు యేసును గూర్చి అందరితో ఎందుకు చెప్పాలి ?" వెంకటస్వామి అతని పనిలో మునిగిపోయి వీధిలోనుండి అతని తండ్రి లోపలికి వచ్చే చప్పుడు వినలేదు. ఇప్పుడు అతని పుస్తకములనుండి పైకి చూచి, అతని తండ్రి స్వరములోగల కోపమునకు ఉలిక్కిపడ్డాడు.

" నీవు అంటరానివాళ్ళ మతమునకు క్రిందికి జారడము చాలలేదా? ఇదే పనిని ఇతరులు చేయుటకు వారిని వెంటాడవలెనా?"

" అందరు వెదకే రక్షణను నేను కనుగొన్నాను నాన్న. ఈ శుభ వార్తను నా మట్టుకు నేను ఎట్లా ఉంచుకోగలను ?"

" నీవు దేవాలయాలకు ఇంక వెళ్ళడంలేదు. రాముని మరియు శివుని హేళనచేసి వారు అబద్ధపు దేవుళ్ళని చెప్తున్నావని గ్రామములో చెప్పు చున్నారు."

" వారిని ఆరాధించేవారిని నేను అలక్ష్యముచేయుటలేదు. కాని వాళ్ళందరు అబద్ధపు దేవుళ్ళు. ఎందుకంటే వారు కనీసము కదలలేరు. ప్రతి చోటికి వారిని మోయాలి. కాబట్టి వాళ్ళకు వాళ్ళు సహాయము చేసికోలేనప్పుడు ఇతరులకు ఎట్లా సహాయము చేస్తారు?"

" ఆపు! నీవు దేవుళ్ళను దూషిస్తున్నావు! వారందరు బ్రహ్మన్!"

" నేను దైవదూషణ చేస్తే, దేవుళ్ళు నాకు తీర్పు తీర్చనీ... కాని వారు ఆ విధంగా చేయలేరు. నేను వారికి భయపడుటలేదు. నేను నిజ దేవుడైన యేసునందు రక్షణను కనుగొన్నాను. "

" యేసు అంటరాని వాళ్ళ దేవుడు. ఆయన మన కులమునకు కాదు!"

" ఆయన అందరికి దేవుడు, ఎందుకంటే ఆయన ఒక్కడే రక్షకుడు! " అతని తండ్రి స్వరములో విశాదము అలుముకొన్నది. " నా ఒడిలో నీవు చిన్న బిడ్డగా కూర్చున్నది నాకు బాగా జ్ఞాపకమున్నది. రాముని భార్యను హనుమంతుడు రక్షించిన కథను నేను నీకు మొట్టమొదటి సారిగా చెప్పినప్పుడు ఎంత చక్కని కథయని అరచుచూ నీవు చప్పట్లు కొట్టినావు. ఇప్పుడు నీవు చూడు, హిందువులు ఎప్పుడూ ఆరాధించే దేవుళ్ళను విడిచి పెడ్తున్నావు! "

వెంకటస్వామి చుట్టూరా చూచి అతని తల్లి మరియు జైజీ ద్వారములో

నిలిచియుండుట చూచెను. అతని బాబాయిలు వాడుకదారులతో మాట్లాడడం మానివేసిరి. అందరు వినుచూ చూచుచుండిరి. " నేను ఎప్పుడూ దేవుళ్ళంటే ఎంత భక్తిగా ఉండేవాడినో నీకు తెలియును. " అనియతడు ప్రాదేయపడుచూ అన్నాడు. " నేను ఎన్నో యాత్రలు చేసితిని. దేవాలయాలకు ఎంతో క్రమముగా వెళ్ళితిని. కాని ఆ దేవుళ్ళు నాకు సహాయము చేయలేదు. మన పవిత్ర గ్రంథాలలో కూడ నేను రక్షణను కనుగొనలేదు. నేను భగవద్ గీతను ఎట్లా పెద్దగా చదివేవాడినో మీకు తెలుసు."

" అప్పుడు నీ మీద నాకు ఆశ ఉండినది. " అని అతని తండ్రి అడ్డగించెను.

" కాని అక్కడ పాపులకు రక్షణ లేదని వ్రాయబడియుండుట నేను చూచితిని... అయిననూ, ఎవరికి రక్షణ అవసరము? అప్పుడు నేను యేసు పాపులను రక్షించుటకు వచ్చెనని తెలిసికొన్నాను! అది శుభవార్తయని నీకనుపించుట లేదా?"

" కాబట్టి నీవు వీధిలో ఈ యేసునందు విశ్వాసముంచండి అని ప్రతివారికి అరచి చెప్పుచూ తిరుగుతావా? నీవు శూద్రులను అంటరానివాళ్ళ నాయకునిచే తాకబడిన అంటరానివాళ్ళ గుడికి తీసికొని వెళ్ళితివి! నీవు ఈ వెలివేయబడిన వానితో ఇంకొక గ్రామమునకు అదే ఎద్దుల బండిలో, అదే ఆహారము తినుచూ వెళ్ళితివని ఇప్పుడు నేను వినుచున్నాను. "

" అబద్ధములు చెప్పబడినట్లు నేను అతడు తయారుచేసిన లేక తాకిన ఆహారమును తినలేదు. కాని నా జీవితములో నిన్ను సంతోషపరచే మార్పు లేదా? "

" సంతోషమా? మా పేరుకు కళంకము తెచ్చితివని మన బంధువులు చెప్పుట విని సంతోషపడుటయా? మమ్మునందరిని నీవు అవమానపరచావు! దానికి నేను సంతోషపడాలా? "

" నేను ఇక ఎంతమాత్రమును దొంగతనము చేయుటలేదు! " వెంకటస్వామి మృదువుగా మరియు అత్యాదరముగా అన్నాడు. " పుస్తకాలను వెదకండి.

అంకెలున్న ప్రతి వరుసను చూడండి. నేను ఇక ఎంతమాత్రమును దొంగిలించుటలేదని మీకు తెలియును!"

"నీవు ఎప్పుడూ ఎక్కువ తీసికొనలేదు."

"కాని అది దొంగతనమే. నేను మారినందుకు మీరు సంతోషంగా లేరా? నేను మీతో ఇక ఎంతమాత్రమును అబద్ధములాడనందుకు సంతోషంగా లేదా? నన్ను రాత్రింబగళ్ళు బాధపెట్టిన నరక భయము పోయినది. నేను శాంతిని కలిగి యున్నాను. నా పాపములు క్షమించబడియున్నవి. ఇతరులు ఈ శాంతిని ఎట్లా పొందగలరో వారికి కూడా చెప్పకూడదా?"

"వద్దు, నీవు చెప్పకూడదు! నీవు ఈ యేసును గూర్చి మాట్లాడడం ఆపివేయాలి లేదా ఇల్లు విడిచి వెళ్ళవలెనని నేను నిన్ను హెచ్చరించాను!" విధేయత చూపుటకు అది ఒక అసాధ్యమైన క్రమము. ఫలితం ఏమైనా సరే, వినేవారికందరికి అతడు కనుగొన్న రక్షణను గూర్చి, దేవునితో సమాధానమును గూర్చి, అతని పాపములు క్షమించబడినవని ఎరుగుటనుగూర్చి మరియు పరలోకము అతని గృహమని తెలిసికొనుటలోగల ఆనందాన్ని గూర్చి అతడు తప్పక చెప్పాలి. అతని తండ్రినుండి ఎన్నో కోపముతో కూడిన హెచ్చరికలు వచ్చినవి కాని తరచుగా కాదు మరియు క్రమముగా ఇది ఒక క్రొత్త మతము అనే ధోరణిలో ఖచ్చితంగా ఇది ఒక గ్రహచారమని వదిలేసి అతనిని అంగీకరించినట్లయినది. సరిగ్గా చూడనందుకు ఇప్పుడు వారిలో ఒకడుగా బాధపడుటకు నిర్ణయించ బడింది. ఇది అతని కర్మయని చెప్పిరి.

వ్యాపారముకొరకై పుస్తకములు చూచుట కొనసాగించెను. కుటుంబ పూజలో చేరుమని ఎవరునూ ఇక అతనిని వత్తిడి చేయలేదు. తక్కువ వత్తిడి ఉన్నట్లు కన్పించింది... అప్పుడు ఒక ఉదయమున ప్రాతఃకాల భోజనమునకు ఆ కుటుంబమువారతనిని పిలువలేదు. ఇతరులకు తినుమని చెప్పారు కాని అతనికి చెప్పలేదు. బహుశా అది పొరపాటు అయియుండవచ్చును. ప్రతిఒక్కరు ఆహ్వానించబడవలెనని కుటుంబ ఆచారము స్పష్టముగానున్నది. అతడు

ఏమియునూ చెప్పలేదు. కాని మధ్యాహ్న కాలముకూడా ఇదే సంగతి జరిగినది. ఇప్పుడు వెంకటస్వామిని ఉద్దేశ్యపూర్వకముగానే విడిచిపెడుతున్నారని తెలిసి కొన్నాడు. ఆ కుటుంబపు రాత్రి భోజనము కూడా అతడు లేకుండానే తిన్నారు. ఆ రాత్రి అతడు నిద్రపోకముందు అతని పడక మీద చిన్నగా ఏడ్చుచుండెను. ఉన్నత పాఠశాలలో అతని ప్రవర్తన ద్వారా అతని కుటుంబమునకు అపకీర్తి తెచ్చినప్పుడు, అతడు తన తండ్రి దగ్గరనుండి దొంగతనము చేసినప్పటికినీ, వారతనినింకనూ ప్రేమించి క్షమించిరి. కాని ఇప్పుడతడు ఏ మాత్రమును దొంగతనము చేయక అబద్ధములు చెప్పక మత్తుపానీయములు సేవించక అతని తండ్రి ఎప్పుడునూ కావాలనుకొనే కొడుకువలె అయినప్పుడు... వారతనిని ద్వేషిస్తున్నట్లు కన్పిస్తుంది. అయిననూ, హిందూత్వము ఇస్లాం వలెకాక అన్ని మతములను అంగీకరిస్తుందని ఎప్పుడునూ చెప్పబడింది. అయినప్పుడతడు క్రైస్తవుడైనందుకు అతని కుటుంబము అతనినెందుకు ఇంతగా ద్వేషిస్తుంది?

మరుసటి ఉదయము ప్రాతఃకాల భోజనమునకు అతడు పిలువబడనప్పుడు, వెంకటస్వామి తన క్రొత్త నిబంధనను తీసికొని గ్రామ ద్వారముగుండా విచారముగా మురికి రహదారి చివరికి నడిచి వెళ్ళి తర్వాత వరిచేలలోనుండి ఒక ఇరుకైన మార్గముగుండా కొండ దిగువకు వెళ్ళెను. అక్కడ పొట్టి చెట్లు, దట్టమైన పీచమైన పొదలచే కప్పబడియున్నది. కొంచెం ఖాళీ ప్రదేశములో కొంతమంది రైతులు, కాల్చబడిన మట్టి కుప్పను, దానిమీద ప్రతి సంవత్సరము పంట మార్పిడికొరకు వేసిన పసుపు ఉడకబెట్టుటకు పొయ్యిలను అతడు కనుగొన్నాడు. ఏమి నీడ లేకుండ అతడు అక్కడ కూర్చొని, అప్పుడప్పుడు ద్వారము దగ్గర తన ఇంటి పై కప్పు మాత్రమే చూడగలిగే గ్రామంలోని ఆ పొలాల చివరికి చూస్తూ క్రొత్త నిబంధనను చదివెను. దినములో అతడు తరచుగా ప్రార్థన చేసినప్పుడు, అతని కళ్ళు కన్నీటితో నిండెను. వారతనిని తిరస్కరించినప్పుడు అది అతనికి చాల వినాశనకరముగా నుండెను. తెలియబడనివాడుగానుండుట కంటె కోపముతో కూడిన బెదిరింపుల నెదుర్కొనుట ఎంతో మేలు.

రాత్రి భోజనమునకు ముందు పిలుస్తారేమోనని తిరిగి వచ్చి వేచియుండుట వ్యర్థమైపోయినది. ఆ కుటుంబమువారు అతడు లేకుండనే భుజించారు. మరుసటి

దినము ప్రాతఃకాల భోజనము మరియు మధ్యాహ్న భోజనమునకు అదే విధంగా అయినది. మధ్యాహ్నములో చాల భాగము కాల్చబడిన ఆ కుప్పపై కూర్చొని వెంకటస్వామి, " నేను భూమిమీద సమాధానము పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునేగాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికి వాని ఇంటివారే శత్రువులగుదురు. తండ్రినైనను, తల్లినైనను నా కంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు... తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడించనివాడు నాకు పాత్రుడు కాడు." (మత్తయి 10:34,36-38 చూడండి) అని యేసు చెప్పిన దానిని చదివెను. ఆ కాగితము మీదనున్న మాటలు మసకగా కన్పించినవి మరియు అతడు ఏడ్చెను.

దిఙ్మండలము మీద సూర్యుడు అస్తమించే వేళ సాయంత్రపు గాలులు కాగితాలను రోమీయులకు వ్రాసిన పత్రిక 8వ అధ్యాయమునకు తిరుగవేసినవి. 32వ వచనము దేవునినుండి ప్రత్యక్షంగా అతనికి వచ్చిన వాగ్ధానముగా కనిపించినది: " తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహించడు?" అతడు ఎందుకు భయపడాలి? దేవుడు ప్రతి అవసరాన్ని తీరుస్తాడు. అతడు దానికంటె ఎక్కువ అడుగగలడా? అతడు ఆ తలంపులతో ఆదరించబడి, బలపరచబడి పొలాల మీదుగా నెమ్మదిగా వెనుకకు వెళ్ళెను. తిన్నగా అతని గదిలోనికి వెళ్ళి, అతని మంచము ప్రక్కన మోకాళ్ళూని దేవుని చేతులలో అతడు ఉన్నందున ఆయనకు వందనాలు చెల్లించెను.

"ష్... నేను నీకు ఒక విషయము చెప్పాలి!"

ఆ స్వరమువైపు తిరిగి వెంకటస్వామి అతని బాబాయి బావల పెదవులపై ఒక వేలినిపెట్టి అతని మీద ఆనుకొనియుండుట చూచెను. అతడు గదిలోనికి వచ్చే చప్పుడు వెంకటస్వామి వినలేదు.

" ఈ రాత్రి వారు నిన్ను తినుమని అడిగెదరు, " అతడు మెల్లగా చెప్పెను, " కాని అట్లా చెయ్యవద్దు. నీ ప్రాణము అపాయములోనున్నది! " అని చెప్పి

త్వరగా గదిలోనుండి కాలి కొన వేళ్ళమీద నడిచి వెళ్ళిపోయెను.

అప్పుడే విన్నదానిచేత నిశ్చేష్టుడై, వెంకటస్వామి హఠాత్తుగా చలనము లేకుండా అయిపోయినాడు. వారతనికి విషము పెట్టాలనుకున్నారా? వారు అర్జునునికి కృష్ణుడు చెప్పినది నమ్మినట్లైతే, అతని ప్రాణమును తీసివేయుట తప్పుకాదు. పునర్జన్మ అనే చక్రాన్ని త్రిప్పడమే అవుతుంది. అతడు మరల ఒక క్రొత్త శరీరములోనికి ప్రవేశించి బ్రహ్మతో ఒకటి అగుటకు మరల క్రొత్త జీవితమును ఆరంభిస్తాడు. అయిననూ, తన స్వంత కుటుంబము అతని చంపాలనుకోవడం నమ్మడానికి చాల కష్టముగానుండెను!

అతని తల్లి ఆ ఉమ్మడి కుటుంబములోని సభ్యులందరిని బల్ల దగ్గరికి పిలుచుట వినెను; తర్వాత అతని గదిలో అతడు ఎరిగిన పాదాల చప్పుడు వినబడెను. అది జైజీ. అతడు పైకి చూచినప్పుడు చేతులు ఆమె ముఖము ముందు జోడించి స్వభావ లక్షణమైన నమస్కారము చేయుచూ తలవంచెను. " నీవు చాల కాలము తినలేదు," అని అతని గూర్చి చింతయున్నట్లు చెప్పెను. " దయచేసి రాత్రి భోజనమునకు రమ్ము."

వెంకటస్వామి వెంటనే " నేను ఈ రాత్రికి తినడంలేదని నా తండ్రితో చెప్పు " అని జవాబిచ్చెను.

ఆమె ద్వారములో సందేహించింది. " కాని నీవు తినక ఇది మూడవ దినము!" " మీరు నన్ను పిలువలేదు - కాని ఈ రాత్రి నేను తినను. " ఆమె మరల తలవంచి నమస్కరించి వెళ్ళిపోయెను. త్వరలో ఇతరులను వెంటబెట్టుకొని వస్తున్న అతని తండ్రి ప్రతిజ్ఞతతో కూడుకొన్న పెద్ద అడుగుల చప్పుడు అతడు విన్నాడు. అతని తండ్రి మాట్లాడే వరకు అతడు తలఎత్తి పైకి చూడలేదు.

" నీకు తినాలని కోరిగ్గా లేదా?"

" లేదు నాన్న, ఈ రాత్రి లేదు. "

" నీవు ఈ ఇంటిలో తినకపోతే, వెళ్ళిపోవాలి! " వేర్వేరు సందర్భాలలో అతడు ఈ బెదరింపులను విన్నాడు, కాని వాటిని వారు ఆచరించలేదు. అయినను, ఈ సారి అతని తండ్రి బయటి వసారా మరియు వీధిలోనికి వెళ్ళే ద్వారము వైపు చూచుచుండెను. మరియు అతడు చెప్పినదానిని అతని గురించి నిజంగా అంటున్నట్లు స్పష్టమైనది.

" నేను ఇప్పుడే వెళ్ళి పోవాలని మీరు నన్ను గూర్చి అంటున్నారా? " వెంకటస్వామి నమ్మలేక బలహీన స్వరముతో అనెను.

" నీవు ఈ తక్కువ కులపు దేవుని మా ఇంటిలోనికి తెచ్చావు. నీ కుటుంబమును నీవు అవమానపరచావు. బంధువులు ఫిర్యాదు చేస్తున్నారు. నీవు మారుటకు నిరాకరించుచున్నావు. "

" నేను మంచి కొరకు మారినాను, నాన్న."

" నన్ను ఎగతాళి చేయవద్దు! నీవు తినకపోతే, తప్పక వెళ్ళిపోవాలి. నీవు ఈ రాత్రి మాతో తింటావా? " బావల మాటలు ఇంకా అతని చెవిలో మారు మ్రోగుచున్నవి: " తినవద్దు! - నీ ప్రాణము అపాయములో నున్నది!" వెంకటస్వామి నెమ్మదిగా తల ఊపినాడు.

" మరి ఇప్పుడు వెళ్ళు! "

వెంకటస్వామి తన పరుపులో కదలుటకు లేక ఆలోచించుటకు ఎటు తోచక మరల " తన స్వంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక సమస్తమును మనకెందుకు అనుగ్రహించడు?" అని దాదాపు స్పష్టముగా విన్నాడు. దేవుడు అతని గూర్చి చింతిస్తాడు. ఈ తలంపుతో అతడు నూతన బలమును పొంది అతని కాళ్ళమీద నిలువబడ్డాడు. అతని కళ్ళనుండి కన్నీరు మున్నీరుగా కారుచుండగా గది చివర అతని వైపు తిరిగియున్న కుటుంబమును చూచాడు. అతని తల్లి ఆమె

ముఖము మీద విచారమును వ్యక్తపరచుచూ అతని తండ్రి వెనుకనేయున్నది. జైజీ ఆమె ప్రక్కన ఆలోచనారహితంగా చూచుచుండెను. అతని బాబాయిలు, వారి భార్యలు మరియు అతని సహోదరుడు అతడు ఏదో వింత జీవివలె దూరముగా నున్న ద్వారము దగ్గరనుండి చూచుచుండిరి. ఒకరినుండి ఇంకొకరివైపు చూచుచూ, వెంకటస్వామి అతని హృదయము బ్రద్ధలు కావాలనుకొన్నాడు. అతడు తన కుటుంబమును ఎంతగా ప్రేమించాడు! కాని వారతనిని వదలివెళ్ళిపోమంటున్నారు. ప్రతి నేత్రములో ఈ ఒక్క ఉద్దేశ్యమే అతడు చూడగల్గినాడు. అతని తల్లి తన చీర కొంగు కొనతో తన ముఖమును తుడుచుకొనుచూ మెల్లగా ఏడవనారంభించినది: కాని ఆమె భర్త చేయుచున్నదానికి ఆమె అంగీకరించదని అతనికి తెలియును.

" నేను మిమ్మును ఎంతో ప్రేమించుచున్నాను " అని ప్రతివారి ముఖమును చూచుచూ చెప్పెను. " కాని యేసు నిజమైన దేవుడు కాదని, పాపులకు రక్షకుడు కాదని నేను చెప్పలేను. దానికొరకు నేను వెళ్ళాల్సి వస్తే..." అతని స్వరము కృషించిపోయి అతడు వెనుకకు తిరిగి పోవలసివచ్చినది. అతడు తిరిగి తననుతాను స్వాధీనము చేసికొనినప్పుడు, అతడు కోపముతో కూడిన తన తండ్రి కళ్ళలోనికి తిన్నగా చూచి స్పష్టమైన స్వరముతో, " మీ ఐశ్వర్యములన్నిటికంటె నేను యేసునే కోరుకొంటాను! " అని అన్నాడు.

" అది నీ కర్మ, " అని అతని తండ్రి ముందున్న ద్వారమును చూపుచూ భయంకరముగా అన్నాడు. " అది నీ కర్మ! "

వెంకటస్వామి నిదానంగా అందరు ఉండే గదిలోనుండి వ్యాపారము నడుపబడే వసారాలోనికి తర్వాత మెట్లు దిగి వీధిలోనికి వెళ్ళుచుండగా అతని తల్లి వెక్కి వెక్కి పెద్దగా ఏడ్చుచుండెను. ఆ చిన్న చతురస్రాకారపు స్థలము మధ్యలోనుండి అతడు ఆగి వెనుకకు చూచెను. ఎవ్వరునూ ఇంటిలోనుండి తొంగి చూచుటను అతడు చూడలేకపోయెను. ఆ సమయము చీకటిగాను, వీధులు నిర్మానుష్యముగాను ఉండెను. అతడు ఎక్కడికి వెళ్ళాలి? అతని దగ్గర ఉన్నవి అతనికి సంబంధించిన దోతీ, చొక్కా, అతడు వేసికొన్న చొక్కా మరియు అతడు తెచ్చుకొని చేతిలో గట్టిగా పట్టుకొనిన ఒక క్రొత్త నిబంధన గ్రంథము.

ఈ జీవిత గాథ నిజమైనది. ఇది డేవ్ హంట్ గారిచే వ్రాయబడిన "అంటరాని వాళ్ళ దేవుడు" అనే పుస్తకమునుండి తీసికొనబడినది.